వార్తా పత్రికలు
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం
సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్
ప్రెస్ మల్టీకలర్ వెబ్
ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా
ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్
మీడియాలో రిపోర్టింగ్- డిటిపి-
ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్-
సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్-
అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ
కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 14 విశాఖపట్నం, 16 అక్టోబరు 2022 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

విశాఖ విమానాశ్రయంలో గందరగోళం

రాళ్ల దాడిలో తల
పగిలిన రోజా సహాయకుడు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం ఎయిర్‌పోర్టు వద్ద జనసేన కార్యకర్తలు వీరంగం సృష్టించారు. కర్రలు, రాళ్లతో దాడులకు తెగబడ్డారు. టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రులు రోజా, జోగి రమేష్ కార్లపై దాడులకు దిగి అద్దాలు ధ్వంసం చేశారు. జనసేన కార్యకర్తల తీరుతో ఎయిర్‌పోర్టు వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. గర్జన సభ నుంచి ఎయిర్‌పోర్టుకు వెళ్తుండగా జనసేన కార్యకర్తలు దాడులకు పాల్పడ్డారు. మంత్రి రోజా సహాయకుడికి గాయాలయ్యాయి.

జనసేన కార్యకర్తలు తనపై రాళ్లు, కర్రలతో దాడి చేశారని, ఈ ఘటనలో తమవారికి గాయాలయ్యాయని జోగి రమేష్ పేర్కొన్నారు. తన కారు అద్దాలు ధ్వంసమైనట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదన్నారు. గర్జనను పక్కదారి పట్టించేందుకే తాగుబోతులతోతమపై దాడులు చేయించారని ధ్వజమెత్తారు. మాతో పెట్టుకుంటే పవన్ కల్యాణ్ రాష్ట్రంలో తిరగలేరని హెచ్చరించారు.

పవన్ కళ్యాణ్ పర్యటన నుంచి దృష్టి మళ్లించేందుకే వైసీపీ నాటకాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ విమానాశ్రయంలో మంత్రులు మీద జనసేన పార్టీ కార్యకర్తలు దాడి చేశారని రాష్ట్ర మంత్రులు చెప్పడం విడ్డూరంగా ఉంది. అసలు మంత్రుల కార్ల మీద దాడి జరిగినట్లుగానీ, అది జనసేన వాళ్ళు చేసినట్లుగానీ పోలీస్ శాఖ నిర్ధారించలేదు. కేవలం వైసీపీ నాయకులు చెప్తున్న ప్రకటనలు మాత్రమే ఇది. దాడి సంస్కృతి మా పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించదు. ఆ విధ్యలో వైసీపీ వాళ్ళు అరితేరిపోయారు. విశాఖ విమానాశ్రయంలోనే ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ జగన్ రెడ్డి గారు కోడి కత్తి హడావిడి చేశారు. ఆ కేసు ఏమైందో ఇప్పటికీ ఎవరూ తెల్పలేదు. అదే పంథాలో ఇద్దరు రాష్ట్ర మంత్రులు, ఒక పవిత్ర పదవిలో ఉన్న పెద్దాయన మీద దాడి జరిగినట్లు ప్రచారం చేస్తున్నారు. మంత్రుల మీదే దాడి జరిగితే వాళ్ళకు రక్షణగా ఉన్న పోలీసులు ఏం చేస్తున్నట్లు? అలా జరిగితే అది కచ్చితంగా పోలీసు శాఖ వైఫల్యంగానే భావించాల్సి ఉంటుంది. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి పర్యటనకు భారీ జన సందోహం వచ్చింది... రేపటి జనవాణి కార్యక్రమం నుంచి ప్రజల దృష్టిని, మీడియా దృష్టిని మళ్లించేందుకే వైసీపీ కొత్త నాటకానికి తెర తీసింది. విశాఖవాసులకు, రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు ఏమిటో తెలుసు? మంత్రుల కాకమ్మ కథలను ఎవరూ నమ్మే పరిస్థితి లేదు.

జనసేన పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్న మా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి తగినంత బందోబస్తు ఇవ్వాలని రాష్ట్ర డీజీపీకి లేఖ రాశాం. అదే విధంగా విశాఖపట్నం పోలీస్ కమిషనర్ కు మా పార్టీ నేతలు లేఖ ఇచ్చారు. అయినా తగిన విధంగా స్పందించలేదు. నామ మాత్రంగానే పోలీసు సిబ్బందిని కేటాయించడం వెనక అధికారులపై ఒత్తిడి ఉన్న విషయం అర్థమవుతోంది. అదే విధంగా పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులతో ఊరేగింపుగా వస్తుంటే ఏరి ఢీపాలు వెలగకుండా పవర్ కట్ చేశారు అంటే ప్రభుత్వ వైఖరి ఎలా ఉందో ప్రజలు గ్రహించాలి.

విశాఖ పై ప్రేమ కాదు- విశాఖలో భూములు దోచుకునేందుకే వైసిపి రాజధాని డ్రామా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైసిపి ప్రభుత్వం మూడు రాజధానుల నినాదం విశాఖపై ప్రేమతో కాదు. విశాఖను, ప్రజలను దోచుకోవడానికేఅని కేంద్ర విదేశాంగ వ్యవహారాల మంత్రి మురళీధరన్ అన్నారు. శనివారం స్థానిక విజయ రెసిడెన్సి లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

విశాఖలో భూముల ధరలకు భారీ డిమాండ్ ఉండడంతోనే వైసిపి అధినేతకు నాయకులకు ఈ ప్రాంత పై కన్ను పడిందన్నారు. అమరావతిలో రాజధాని నిర్మాణానికి ప్రధానమంత్రి మోడీ ఫౌండేషన్ స్టోన్ వేశారు. దాని అభివృద్ధికి 7,500 కోట్లు రూపాయల నిధులు సైతం ఇచ్చారు. కానీ అప్పటి ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమరావతిని రాజధానిగాఅభివృద్ధి చేయలేకపోయారన్నారు. వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో బలోపేతానికి కృషి చేస్తున్నాం అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందన్నారు. గత 8 ఏళ్లలో ప్రజలకు సుపరిపాలన అందించడంలో సక్సెస్ అయిన నేతగా పేర్కొన్నారు .కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ అన్నయోజన పథకం 2.6 8కోట్ల మంది లబ్ధిదారులకు ఉచితంగా ఆహార ధాన్యాల కోసం అమలు చేయడం జరిగిందన్నారు. అలాగే జల్జీవన్ మిషన్ 2019 ఆగస్టు 20 ప్రభుత్వం ఆయా రాష్ట్రాల్లో భాగ స్వామ్యంతో అమలు చేస్తుందన్నారు. హర్ ఘర్ జల్ పథకం ద్వారా 2024 నాటికి దేశంలోని ప్రతి ఇంటికి మంచినీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో మొత్తం 95.69 లక్షల గ్రామీణ ప్రాంత కుటుంబాలకు కుళాయిల ద్వారా నీరు అందించమన్నారు

విశాఖపట్నం లో సాగరజల ప్రాజెక్ట్ అభివృద్ధి నిమిత్తం 1500 కోట్లు నిధులు సైతం కేంద్రం ఇచ్చింది.కుటుంబ పాలనతో ఆంధ్రప్రదేశ్లో టిడిపి వైసిపి దోచుకు తింటున్నాయన్నారు.

ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలలో కేంద్రానిదే అధికం. కేంద్రం వాటా యే ఎక్కువ అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సైతం స్థిక్కర్ల మార్చి ఆంధ్రప్రదేశ్ పథకాలుగా ప్రభుత్వం ప్రచారం చేసుకుంటునడన్నారు. రాష్ట్రంలో బిజెపి మాత్రమే బలమైన ప్రతిపక్షంగా పనిచేస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా రాజీలేని పోరాటం చేస్తున్న మన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికారం చేపట్టడం ఖాయమన్నారు. రాష్ట్రానికి అమరావతి మాత్రమే రాజధాని అని ఆయన అన్నారు. కర్నూల్లో హైకోర్టు

(మిగతా 2లో)



విజయవాడ శ్రీచైతన్య కాలేజీ గుర్తింపు రద్దు

విజయవాడ, (విశాఖ సమాచారమ్): విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలోగల శ్రీచైతన్య జూనియర్ కాలేజ్ గుర్తింపును రద్దు చేస్తూ ఇంటర్ బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అక్కడ అడ్మిషన్లు పొందిన విద్యార్థులను ప్రత్యామ్నాయంగా ఇతర కాలేజీలకు సర్దుబాటు చేయాలని సూచించింది. ఒక విద్యార్థిపై లెక్చరర్ చేయి చేసుకోవడంతో అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయగా, తాజాగా శ్రీచైతన్య కాలేజీపై ఇంటర్ బోర్డు గుర్తింపు రద్దు చేస్తూ చర్యలు తీసుకుంది. విద్యార్థులను చేతితో గాని, కర్రతో గాని దండించడం నేరంగా పరిగణిస్తూ గతంలోనే ప్రభుత్వం చట్టం చేసింది. విద్యార్థులను భౌతికంగా దండించమనేది శిక్షార్హమైన నేరం.

సినీ నటుడు సుమన్‌కు నేడు ఘన సత్కారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ సినీ నటుడు, కరాటే క్రీడా కారుడిగా ప్రపంచం గర్వించే అత్యున్నత స్థాయికి ఎదిగిన సుమన్ ను అదివారం ఘనంగా సన్మానించనున్నట్లు వైజాగ్ జర్నలిస్టు ల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, కార్యదర్శి దాడి రవి కుమార్, మీడియా అవార్డుల కమిటీ చైర్మన్ ఆర్ నాగరాజు పట్నాయక్ లు సంయుక్తంగా తెలిపారు.

ఈ మేరకు శనివారం డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో వీరు పాత్రికేయులతో మాట్లాడుతూ ఆదివారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు సుమన్ ను ప్రౌడ్ ఆఫ్ ఇండియా అవార్డు తో సత్కరిస్తా మన్నారు.. సినిమా, సామాజిక రంగంలో దేశవ్యాప్తంగా సుమన్ వినూత్నంగా సేవలు అందించారన్నారు.. అంతేకాకుండా కళాకారులకు తన వంతు ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు.

అటువంటి వ్యక్తి సేవలను, ప్రతిభ గుర్తించి వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అత్యున్నతమైన ఈ పురస్కారం ప్రదానం చేయడం జరుగుతుందన్నారు... ఇదే కార్యక్రమంలో ఈ నెల 30న ఏయూ వై వి ఎస్ మూర్తి ఆడిటోరియం లో నిర్వహించనున్న ప్రతిభ కి ప్రోత్సాహం కార్యక్రమాలకు సంబంధించిన గోడ పత్రిక ను సుమన్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగుతుందన్నారు.. ఈ యేడాది 32 మంది జర్నలిస్టులకు మీడియా వార్తలను, 150 మంది జర్నలిస్టుల పిల్లలకు ఉపకారవేతనాలు అతిథుల చేతులమీదుగా ఆరోజు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. కావున ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైజాగ్ జర్నలిస్టు ఫోరం పాల కవర్గం కోరింది.. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు అంతా పాల్గొన్నారు.

జనహిత మ్యాట్రిమోనీ
తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ,
(కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు)
విశాఖపట్నం-530003

తేది : 16-10-2022, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
400 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :
9393949345, 8074541283
9030841841 (సాయి గణేష్ : హైదరాబాద్)

తుఫాను హెచ్చరిక

ఐఎండి సూచనల ప్రకారం ఉత్తర అండమాన్ సముద్రం మరియు చుట్టుపక్కల పరిసరాల్లో ఈనెల 18న ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. ఇది అక్టోబర్ 20 నాటికి పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ పశ్చిమ మధ్య మరియు ఆనుకుని నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనంగా బలపడనున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో రాబోవు మూడు రోజులు కోస్తా, రాయలసీమలో క్రింది విధంగా అక్కడక్కడా మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు.

ఆదివారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కృష్ణా, ఎస్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, నంద్యాల, కర్నూల్, అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల్లో అక్కడక్కడా మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉంది. అలాగే మిగిలిన చోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉంది.

సోమవారం అల్లూరి సీతారామరాజు, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి,ఏలూరు, పల్నాడు,శ్రీసత్యసాయి, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడా మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉంది.

మంగళవారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి,

(మిగతా 2లో)

వై వి సుబ్బారెడ్డి పై జనసేన కార్యకర్తల దాడిని ఖండించిన నగర మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ గర్జన విజయవంతంని వార్త లేని జనసేన కార్యకర్తలు విశాఖ కో ఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి రాష్ట్ర మంత్రులు రోజా జోగి రమేష్ లపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ గర్జన విజయవంతంగా ముగించుకొని తిరిగి విమానాశ్రయం కి వెళ్తున్న సమయంలో విజయవంతాన్ని చూసి ఓర్వలేక జనసేన కార్యకర్తలు రాష్ట్ర మంత్రులపై భౌతిక దాడి చేయడం ఆ పార్టీ యొక్క విలువలకు అద్దం పడుతుందని తెలిపారు. దాడిలో పాల్గొన్న జనసేన కార్యకర్తలను గుర్తించి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ అధ్యక్షుడు ఉమ్మడి జిల్లా విశాఖ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డికి, రాష్ట్ర మంత్రులకు క్రమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఇటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడరాదని, ఎంతో శాంతియుతంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి కొరకు జోరు వర్షాన్ని కూడా లెక్క చేయకుండా స్వచ్ఛందంగా ప్రజలు విశాఖ గర్జనలో పాల్గొన్నారని, ఇటువంటి సంఘటన వలన ప్రజలు భయభ్రాంతులకు గురిపడమే కాకుండా అటువంటి రాజకీయ పార్టీలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని జనసేన కార్యకర్తలను, ఆ పార్టీ అధ్యక్షుని ఉద్దేశించి ఆమె హెచ్చరించారు.

(మొదటి పేజీ తరువాయిలు)

విశాఖ పై ప్రేమ కాదు- విశాఖలో భూములు దోచుకునేందుకే వైసిపి రాజధాని డ్రామా

ఏర్పాటు చేయడం వ్యతిరేకం కాదని రాజ్యాంగబద్ధంగా చేయాలన్నారు. కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ అథారిటీ డైరెక్టర్ కాశిరాజు మాజీ శాసనసభ్యుడు విష్ణుకుమార్ రాజు రాష్ట్ర ప్రవాస యోజనపా కా సత్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు డి పరమేశ్వరరావు సిహెచ్ నాగేశ్వరరావు అసెంబ్లీ కన్వీనర్ కర్రి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తుఫాను హెచ్చరిక

ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడా మోస్తారు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. అలాగే మిగిలిన చోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉంది.

వర్షాలు నేపథ్యంలో కృష్ణా, పెన్నా నదులు వరద ప్రవహించే అవకాశం ఉన్నందున నదీపరీవాహక ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని, లోతట్టు ప్రాంతప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వేర్వేరు సంఘటనల్లో ఒకరు మృతి- మరొకరికి గాయాలు

చింతపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలో శనివారం చోటుచేసుకున్న వేరువేరు సంఘటనలలో గిరిజన యువతి మృతి, యువకునికి తీవ్ర గాయాల వివరాలు ఇలా ఉన్నాయి. చింతపల్లి మండలం, బలపం పంచాయతీ కప్పగొంది గ్రామానికి చెందిన కందుల చంద్రకళ (22) తరచు సెల్ ఫోను మాట్లాడుతుండని తల్లి మందలించడంతో కలత చెందిన ఆ యువతి పురుగుల మందు తాగి మృతి చెందింది. ఇదే క్రమంలో చింతపల్లి మండల కేంద్రంలో గిరిజన యువకుడు ఇంజనీరింగ్ విద్యార్థి బాణం సాయిబాబు ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకోవడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. వీరు ఇరువురిని ఆయా కుటుంబ సభ్యులు హుటహుటమీటీన చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రి వైద్యులు రఘురాం, హిమబిందు, నరేష్ చికిత్స అందించారు. చికిత్స పొందుతూ చంద్రకళ చింతపల్లి ఆసుపత్రిలోనే మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన సాయిబాబా ను మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆస్పత్రికి తరలించారు. చంద్రకళ మృతిపై అనపరం ఎస్ఐ సాయికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి యొక్క యూజర్ చార్జీలు

అద్భుతమైన హాస్పిటల్. సరిహద్దు జిల్లాల తెలంగాణ సోదరులు కూడా ఈ సేవలు ఉపయోగించుకోవచ్చు. అతికక్కువ చార్జీలు.

ఓపీ కేవలం పది రూపాయలు.

ఆ పది రూపాయల ఫీజ్ తోనే జనరల్ మెడిసిన్, ఆర్థో, eye, ent, దంత వైద్యం, స్కిన్ లాంటివి చూపించుకోవచ్చు.

న్యూరో విభాగం ఇంకా ప్రారంభం కాలేదు.

అతిత్వరలో పూర్తిగా ఆపరేట్ చేస్తారు.

అలాగే క్యాంటీన్ కూడా చాలా నీట్ గా మెయింటైన్ చేస్తూ రుచికరమైన ఆహారం 75 రూపాయలకే.

బయట 5 నుంచి 10 వేల రూపాయలు అయ్యే టెస్టులు కేవలం 500 నుంచి 600 రూపాయలు మాత్రమే.. విజయవాడ నుంచి హాస్పిటల్ కు బస్సులు ఉన్నాయి. మంగళగిరి బస్ స్టాండ్ నుంచి బస్సులు ఉన్నాయి. కేవలం 10 రూపాయలు.. ఆటో ఐతే 30 నుంచి 50 రూపాయలు.. అత్యంత శుభ్రత. డాక్టర్స్ కూడా అంకితభావంతో పని చేస్తున్నారు. ఉదయం 9 గంటలకు వెళ్తే మధ్యాహ్నానికి బయటకు రావొచ్చు. ఈ అద్భుతమైన హాస్పిటల్ ను పూర్తిగా వినియోగించుకుంటే మంచిది.

వివిధ టెస్టులు వాటికి అయ్యే చార్జీలు కింద ఉన్నాయి...

USER CHARGES: AIMS MANGALAGIRI
Consultation Fee - Rs.10
Complete Blood Count (Hb, TLC, DLC) - Rs.135
Fasting & Random Blood Sugar- Rs.24+24
Liver Function Test - Rs.225
Kidney Function Test - Rs.225
Lipid Profile - Rs.200
Thyroid profile - Rs.200
ECG - Rs.50
Chest X-Ray - Rs.60
Mammography -Rs.630
Ultrasonography - Rs.323
Urine Analysis - Rs.35
HIV Rapid Test - Rs.150
HBs Ag Rapid Test - Rs.128
The other available tests rates are with Billing section (Counter No 06)

Guys please share some one in need would utilize.

పంచాంగం

ఆదివారం 16-10-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వీయుజ మాసం

తిథి : షష్ఠి ఉ. 07.04
నక్షత్రం : అర్థ రా. 07.14
వర్జ్యం : ఉ. 08.47 ల 10.34

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం విశాఖ నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

చంద్రబాబు కొత్త పార్టీ పెట్టాలనుకున్నారు : లక్ష్మీపార్వతి

అమరావతి: చంద్రబాబు ఎన్టీయార్ పార్టీని బేకేయర్ చేశారు తప్ప ఆయన సొంతంగా పార్టీ పెట్టారా అది ఆయనది కాదు అని ఇప్పటికీ రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు చేస్తూంటారు. అయితే చంద్రబాబు కూడా ఒకానొక సమయంలో కొత్త పార్టీ పెట్టాలనుకున్నారట. ఆ విషయాలను ఎన్టీయార్ భార్య లక్ష్మీ పార్వతి చెబుతూ సంచలనం రేకెత్తించారు. 1995 ఎన్నికలకు ముందు టీడీపీని చీల్చి చంద్రబాబు కొత్త పార్టీని పెట్టాలని చూశారని ఆమె ఘాటైన ఆరోపణలు చేశారు.

బాలయ్య అన్ స్టాపబుల్ రియాల్టీ షోలో చంద్రబాబు ఎన్టీయార్ వెన్నుపోటు ఎపిసోడ్ మీద మాట్లాడిన దానికి లక్ష్మీ పార్వతి భారీ రియాక్షన్ ఇచ్చారు. ఆ షోలో చంద్రబాబు చెప్పినవి అన్నీ అబద్ధాలే అని మండిపడ్డారు. ఆనాడు ఎన్టీయార్ పదవి లాక్కున్నది చంద్రబాబు మోసం చేసినది కూడా వారే. ఇపుడు తప్పు తమది లేదని చెబుతున్నారని ఆమె అన్నారు.

ఇక చూస్తే చంద్రబాబు అధికార దాహం ఎక్కువని టీడీపీ ద్వారా గెలిచిన దాదాపు 40 నుంచి 50 మంది ఎమ్మెల్యేలకు డబ్బు ఆఫర్ చేశాడని అదే విషయాన్ని ఎన్టీఆర్ నాకు తెలియజేశారని లక్ష్మీపార్వతి అన్నారు. అంత కాదు 1995లో రాజకీయ సంక్షోభం సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దర్శకుడు దాసరి నారాయణరావు మెగాస్టార్ చిరంజీవిని కలిశారని వైసీపీ నేత లక్ష్మీపార్వతి సంచలన వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

వారితో కలసి కొత్త పార్టీ పెట్టడానికి బాబు పథక రచన చేశారని ఆమె ఆరోపణలు చేయడం విశేషం. 1995 ఎన్నికలకు ముందు ఎన్టీఆర్తో చంద్రబాబు కుట్ర పన్నారని . టీడీపీపై ఎన్టీఆర్తో తనపైన కావాలనే తప్పుడు ప్రచారం చేశారని ఆమె అంటున్నారు ఒక విధంగా ఎన్టీయార్ చనిపోవడానికి కూడా చంద్రబాబే కారణం అని ఆమె విమర్శించారు. ఇన్ని చేసిన చంద్రబాబు తనకు ఏమీ తెలియదు అని రియాల్టీ షోలో వచ్చి అబద్ధాలే చెప్పారని ఆమె ఫైర్ అయ్యారు. ఇదిలా ఉండగా ఈ షో హోస్ట్ చేసిన బాలయ్య కూడా అబద్ధాలు చెప్పారని ఆయన అంటే తనకు ఇప్పటిదాక ఉన్న అభిమానం పోయి అసహ్యం వేస్తోందని ఆమె పరుషమైన పదాలే వాడారు.తన బానిస రక్షించే క్రమంలో బాలయ్య కూడా ఎన్టీయార్ దే తప్పు అనడమేంటని ఆమె నిలదీశారు. బాలయ్య ఎన్టీయార్ కొడుకుగా ఉండి ఇలా చేయవచ్చా అని ఆమె మండిపడ్డారు. ఈ షోలో చంద్రబాబుని రక్షించడానికి బాలయ్య ఎంత చేసినా అసలు అన్ని వాస్తవాలు సోషల్ మీడియాలోనే ఈ రోజుకీ ఉన్నాయని ఆమె అనడం విశేషం. అంతే కాదు అన్స్టాపబుల్ షోలో బాలకృష్ణ చంద్రబాబు ఇద్దరూ మాట్లాడినవన్నీ అబద్ధాలు అని ఆమె ఒక్క ముక్కతో ఖండించి పారేశారు.తన దృష్టిలో చంద్రబాబే కాదు బాలయ్య కూడా ఎన్టీయార్ కి వెన్నుపోటు పొడిచారని ఇద్దరు తమ తప్పులను కప్పిపుచ్చుకుంటూ ఒకరికి ఒకరు సపోర్టు చేసుకుంటున్నారని ఆమె అన్నారు. ఇదిలా ఉంటే ఎన్టీయార్ వెన్నుపోటు ఇష్యూలో ఇపుడు చిరంజీవిని కూడా లక్ష్మీ పార్వతి తెచ్చారు. 1995లోనే చిరంజీవి రాజకీయాల్లోకి రావాలని భావించారా. చంద్రబాబు నిజంగా ఆయన్ని కలిశారా. అసలు తెర వెనక ఏమి జరిగింది ఇవన్నీ కొత్త ప్రశ్నలే. మొత్తానికి అన్ స్టాపబుల్ కాదు కానీ వెన్నుపోటు మీద అన్ స్టాపబుల్ గా అలా కథనాలు వస్తూనే ఉన్నాయని అంటున్నారు.

ఎగిరేందుకు సిద్ధంగా ఎల్వీఎం-3 రాకెట్

బెంగుళూరు: అత్యంత హెవీ రాకెట్ ఎల్‌వీఎం3 ను ఇస్రో ప్రయోగించనున్నది. అక్టోబర్ 23వ తేదీన ఆ రాకెట్ నింగికి ఎగురుతుంది. బ్రిటిష్ స్టార్టప్ వన్‌వెబ్‌కు చెందిన 36 ఉపగ్రహాలను ఆ రాకెట్ మోసుకెళ్లనున్నది. శ్రీహరికోట నుంచి ఈ ప్రయోగం జరగనున్నది. లాంచ్ వెహికిల్ మార్క్ 3ని గతంలో జిఎస్ఎల్వీ మార్క్ 3 అని పిలిచేవారు.అక్టోబర్ 23న ఉదయం ఏడు గంటలకు ఎల్‌ఎంవీ 3 రాకెట్‌ను ప్రయోగించనున్నారు. ప్రస్తుతం ఆ రాకెట్‌కు చెందిన క్రయో స్టేజ్, ఉక్వ్‌మెంట్ బే అసెంబ్లింగ్ ముగిసినట్లు ఇస్రో తెలిపింది. వాహననౌకకు ఉపగ్రహాలను అమర్చినట్లు కూడా ఇస్రో చెప్పింది. రాకెట్ ఫైనల్ చెకింగ్ నడుస్తున్నట్లు ఇస్రో వర్గాలు వెల్లడించాయి.ఎల్ఎంవీ 3 రాకెట్ సుమారు నాలుగు టన్నుల బరువైన ఉపగ్రహాలను జియోసింక్రోనస్ ట్రాన్స్ఫర్ ఆర్బిట్ వరకు మోసుకెళ్లగలదు.

శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెడడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను తృణతంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయింపగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీపీఎంపీ, బీపీఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.

జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిరాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

విశాఖ సమాచారమ్

ఆదివారం 16-10-2022

గుండెపోటు

3000 సంవత్సరాల క్రితం మన భారతదేశంలో చాలా పెద్ద మహర్షి ఉండేవాడు.

అతని పేరు మహర్షి వాగ్వట్ జి !!

అతను ఒక పుస్తకం రాశాడు

ఎవరి పేరు అష్టాంగ హృదయం !!

(అస్తాంగ్ హృదయం)

మరియు ఈ పుస్తకంలో అతను రోగాలను నయం చేయడానికి 7000సూత్రాలు వ్రాసాడు!

అందులో ఇది ఒకటి మాత్రమే!!

వాగ్వట్ జీ వ్రాశారు, ఎప్పుడైనా గుండె చంపబడుతుందని! అంటే గుండె గొట్టాలలో అడ్డుపడటం మొదలవుతుంది!

అంటే రక్తంలో ఎసిడిటీ పెరిగిపోయిందని!

మీరు అసిడిటీని అర్థం చేసుకుంటారు!

దీనినే ఇంగ్లీషులో అసిడిటీ అంటారు!!

అసిడిటీ రెండు రకాలు!

ఒకటి కడుపులోని ఆమ్లత్వం!

మరియు ఒకటి రక్తం యొక్క ఆమ్లత్వం !

మీ కడుపులో ఆమ్లత్వం పెరిగినప్పుడు! అప్పుడు మీరు ఇలా చెబుతారు

కడుపులో మంటగా ఉంది !!

పులుపు పుల్లటి త్రేనుపు వస్తోంది!

నోటి నుండి నీరు వస్తోంది!

మరి ఈ ఎసిడిటీ మరింత పెరిగితే!

కాబట్టి హైపర్‌యూరిడిటీ ఉంటుంది! మరియు కడుపు యొక్క ఆమ్లత్వం పెరిగినప్పుడు మరియు రక్తంలోకి వచ్చినప్పుడు, అప్పుడు రక్తంలో ఆమ్లత్వం ఉంటుంది.

మరియు రక్తంలో ఆమ్లత్వం పెరిగినప్పుడు, ఈ ఆమ్ల రక్తం గుండె గొట్టాల నుండి బయటకు రాలేకపోతుంది! మరియు ట్యూబ్‌లలో అడ్డుపడుతుంది!

అప్పుడే గుండెపోటు వస్తుంది!! అది లేకుండా గుండెపోటు వచ్చేది కాదు!!

ఏ వైద్యుడూ చెప్పని ఆయుర్వేదంలోని అతి పెద్ద నిజం ఇదే!

ఎందుకంటే దీని చికిత్స చాలా సులభమైనది!

చికిత్స ఏమిటి ??

రక్తంలో అసిడిటీ పెరిగినప్పుడు వాగ్వట్ జీ రాసారు! అప్పుడు మీరు ఆల్కలీన్‌గా ఉండే వాటిని వాడండి!

రెండు రకాల విషయాలు మీకు తెలుసా!

అమ్ల మరియు ఆల్కలీన్!

ఇప్పుడు మీరు యాసిడ్ మరియు బేస్ కలిపితే ఏమవుతుంది! ,

మీరు యాసిడ్ మరియు ఆల్కలీన్ కలిపితే ఏమి జరుగుతుంది.

తటస్థము అది అందరికీ తెలిసిందే!!

కాబట్టి వాగ్వట్ జీ రాశారు! రక్తంలో ఆమ్లత్వం పెరిగితే, క్షార పదార్థాలు తినండి!

అప్పుడు రక్తం యొక్క ఆమ్లత్వం తటస్థంగా ఉంటుంది!

రక్తంలోని ఆమ్లత్వం తటస్థంగా మారింది!

కాబట్టి జీవితంలో గుండెపోటు వచ్చే అవకాశం ఎప్పుడూ ఉండదు!!

ఇదంతా కథ!!

ఇప్పుడు మీరు అడిగేవి ఏవి ఆల్కలీన్ మరియు మనం తినాలి.

మీ వంటగదిలో ఆల్కలీన్‌గా ఉండే ఇలాంటివి చాలా ఉన్నాయి!

మరియు అది వచ్చినట్లయితే!

మళ్లీ రాదు!!

అత్యంత క్షార గుణాలున్నవి అన్నీ ఇంట్లో తేలిగ్గా దొరుకుతాయని మనందరికీ తెలుసు కనుక ఇది సారకాయ!!

దీనినే దూధి అని కూడా అంటారు!!

ఇంగ్లీషులో బాటిల్ గార్డ్ అంటారు!!!

మీరు కూరగాయగా తింటారు! ఇంతకంటే క్షారగుణం మరొకటి లేదు!

కాబట్టి మీరు రోజూ సొరకాయ రసం తీసి తాగండి !! లేదా పచ్చి సొరకాయ తినండి !

రక్తంలోని అసిడిటీని తగ్గించే గొప్ప శక్తి సొరకాయకు ఉందని వాగ్వట్ జీ చెప్పారు. అప్పుడు మీరు చెంబు రసాన్ని తీసుకుంటారు !

ఎంత తినాలి

రోజుకు 200 నుండి 300 mg త్రాగండి!

మీరు ఎప్పుడు తాగుతారు.

ఉదయం ఖాళీ కడుపుతో (మరుగుదొడ్డికి వెళ్లిన తర్వాత) త్రాగవచ్చు ! లేదా అల్పాహారం అరగంట తర్వాత తాగవచ్చు!

మీరు ఈ సొరకాయ రసాన్ని మరింత ఆల్కలీన్‌గా చేయవచ్చు!

దీనిలో 7 నుంచి 10 తులసి ఆకులు వేయండి. తులసి చాలా ఆల్కలీన్!! దీనితో 7 నుంచి 10 పుదీనా ఆకులను కలపవచ్చు! పుదీనా కూడా చాలా క్షారమే! దీనితో మీరు బ్లాక్ సాల్ట్ లేదా సైన్ధవఉప్పు వేయండి!

ఇది చాలా ఆల్కలీన్ కూడా!!

అయితే గుర్తుంచుకో ఉప్పు నలుపు లేదా రాయిని ఉంచండి! ఆ ఇతర అయోడైజ్డ్ ఉప్పును ఎప్పుడూ వేయవద్దు ! ఈ అయోడైజ్డ్ ఉప్పు ఆమ్లమైనది !

కాబట్టి మిత్రులారా, మీరు తప్పకుండా ఈ సొరకాయ రసాన్ని తీసుకోవాలి !

2 నుండి 3 నెలల వ్యవధిలో మీ హార్ట్ బ్లాక్‌లన్నింటినీ నయం చేస్తుంది !

21వ రోజు మీరు చాలా ఎఫెక్ట్‌ను చూడటం ప్రారంభిస్తారు!

మీకు ఎలాంటి ఆపరేషన్ అవసరం లేదు!

దీనిని మన భారతదేశంలోని ఆయుర్వేదంతో ఇంట్లోనే చికిత్స చేస్తారు !

తిమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ అమ్మకం ద్వారా కోట్ల సంపాదనకు తెర తీసిన పీలశ్రీమల మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి (విశాఖ సమాచారం)రైతుల సొత్తు అయిన అనకాపల్లి వి.వి రమణ సహకార చక్కెర కర్మాగారాన్ని దోచుకోవడానికి పరిశ్రమల అభివృద్ధి శాఖ మంత్రి అమర్నాథ్ తన ప్రయత్నాలను వేగవంతం చేశారని అందులో భాగంగా రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ సుగర్స్ మరియు కెన్ కమిషనర్ ఆర్ సి నెంబర్ : 0054/2022/+, తేది: 21-9-2022 న స్పెషల్ సెక్రటరీ.

ఇండస్ట్రీస్ & కామర్స్ (ప్రోగ్రాం2) డిపార్ట్మెంట్ వారు రాష్ట్రంలో అరు సహకార చక్కర కర్మాగారాలైన ,చిత్తూరు, రేణిగుంట, కడప ,నెల్లూరు, తెనాలి ,అనకాపల్లి ,లకు లిక్విడేటర్స్ ను నియమించుమని కోరడం జరిగిందని . సహకార చక్కర కర్మాగారాలకు లిక్విడేటర్స్ ను నియమించడం తద్వారా చర, స్థిరాస్తులను అమ్మకం చేయాలనుకోవడం 1964 సహకార చట్టంనకు విరుద్ధమని ఇది ఎంత మాత్రం చెల్లుబాటు కాదని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు తెలిపారు. వైసిపి ప్రభుత్వం రైతు దోపిడీ ప్రభుత్వమని మన జిల్లాలో గల రైతులకు చెరుకు ప్రధాన వాణిజ్య పంట అయినప్పటికీ ప్రభుత్వం అనకాపల్లి, ఏటికొప్పాక, తాండవ,చెక్కర కర్మాగారాలను మూసివేసారని దీంతో చెరుకు రైతులు తీవ్రంగా నష్టపోయారని నాగ జగదీష్ తెలిపారు. సహకార ఫ్యాక్టరీలకు నష్టాలు వస్తున్నాయంటే అది రాష్ట్ర ప్రభుత్వ అధికారులు తప్పేనని దీనికి రైతులను బాధ్యులను చేయటం తగదని జగదీష్ అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ అధికారులు చూపెడుతున్న అప్పులతో సంబంధం లేకుండా, ప్రస్తుతం ఆయా కర్మాగారాలు విలువ ఆధారంగా రైతులకు సేరు ధనం చెల్లించాలని డిమాండ్ చేశారు. చక్కెర కర్మాగారాల స్థానంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పబడునని చెప్పటం పచ్చి దగా అని, శతాబ్దాలుగా అనకాపల్లి చెరుకు రైతులు బెల్లం తయారీలో నైపుణ్యం కలవారని,కాబట్టి అనకాపల్లి ఫ్యాక్టరీని రైతులకు అప్పగించి వారి ద్వారా సేంద్రియ బెల్లం పరిశ్రమకు అనుమతించాలని .అది ఈ ప్రాంత చెరుకు రైతులకు ప్రయోజనమని ఇది నిజమైన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కూడా అవుతుందని నాగ జగదీష్ అన్నారు. ఫ్యాక్టరీలో టొంగలు చొరబడి విలువైన వస్తువులను కాజేస్తే రైతులు దొంగలను పట్టుకుని ఫ్యాక్టరీ సిబ్బందికి అప్పగిస్తే స్వయంగా ఫ్యాక్టరీ ఎం.డి పోలీస్ స్టేషన్ కు వెళ్లి దొంగలను విడిచిపెట్టమని కోరే దౌర్భాగ్య స్థితి అనకాపల్లి ఫ్యాక్టరీలో జరిగిందని ఇది ఒక్కటి చాలు ఇది దొంగల ప్రభుత్వమని చెప్పటానికి అని నాగ జగదీష్ అన్నారు. ఫ్యాక్టరీ ఇంచార్జ్ ఎండి తో పాటు, జిల్లా జాయింట్ కలెక్టర్ పర్సన్ ఇంచార్జ్ వ్యవహరిస్తున్నారని అయినప్పటికీ ఫ్యాక్టరీ ఆస్తులకు ,భూములకు రక్షణ కరువైందని దీనిపై జాయింట్ కలెక్టర్ రైతులకు వివరణ ఇవ్వాలని, ఫ్యాక్టరీ ఆస్తులకు, రైతు , ప్రభుత్వ భాగస్వామ్య భూములకు రక్షణ కల్పించగలమని రైతులకు భరోసా కల్పించాలని జాయింట్ కలెక్టర్ ను కోరుతున్నామని నాగ జగదీష్ అన్నారు . అతి త్వరలోనే ఫ్యాక్టరీ సమస్యలపై ఫ్యాక్టరీ వద్ద టీడీపీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించబడుతుందని రైతు సంక్షేమం కోసం టిడిపి ఎంత పోరాటానికైనా సిద్ధమని నాగ జగదీష్ తెలిపారు. వలేకరుల సమావేశంలో తెలుగురైతు అనకాపల్లి నియోజకవర్గ అధ్యక్షులు రొంగల సూరిబాబు పార్లమెంట్ అధ్యనైజింగ్ కార్యదర్శి గొంతున నూకరాజు పులి కాలువ మాజీ వైస్మాన్ బుద్ధ మహాలక్ష్మి నాయుడు పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కొట్టి రామకృష్ణ పార్టీ నాయకులు మల్ల శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజా దర్బార్

అరకులోయ, (విశాఖ సమాచారమ్): అరకు నియోజకవర్గ ఇన్చార్జి పాచిపెంట శాంత కుమారి ఆదేశాల మేరకు ఈరోజు ముంచింగిపుట్టు మండలం కరిముగి పుట్టు పంచాయతీ ధూళిపుట్టు గ్రామంలో కాంగ్రెస్ పార్టీప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా మండల అధ్యక్షుడు వేంగడ నీలకంఠం మాట్లాడుతూ ప్రస్తుతము ఈ రాష్ట్ర ప్రభుత్వము గిరిజన హక్కులు చట్టాలు తుంగలో తొక్కుతుంది అమలులో ఉన్న ఎస్సీ ,ఎస్టీ . ఉప ప్రణాళిక.నిధులు మంజూరు చేయటం లేదు ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న హెల్త్ వాలంటీర్లు తొలగించి గిరిజన విద్యార్థిని విద్యార్థులకు మరియు గిరిజన నిరుద్యోగులకు చాలా అన్యాయం చేసింది నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయింది. మనం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేదు. గ్రామ వీధులో సిసి రోడ్డు లేదు. గ్రామంలో పాఠశాల లేదు. కమ్యూనిటీ హాలు లేదు. రచ్చబండ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇచ్చినది పాడైపోయింది దానికి మరమ్మత్తులు లేదు. డ్రైనేజి కాలువలు లేదు. గ్రామంలో అనేక సమస్యలతో జీవనం గడుపుతున్నాం. ఎన్నిసార్లు ప్రభుత్వ అధికారులకు మొరపెట్టుకున్న నాయకులు గానీ ప్రభుత్వ అధికారులు గానీ మా గ్రామాభివృద్ధికి పట్టించుకునే నాధుడు లేడు. రాష్ట్ర ప్రభుత్వము నిత్య అవసర సరసరకులు ధరలు పెంచిన గిరిజన హక్కులు చట్టాలు తొంగించిన గిరిజన వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడం చాలా దారుణము ఇప్పటికైనా గిరిజన హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేయటానికి గిరిజన వైసిపి నాయకులు నోరుమెదపాలి అని కాంగ్రెస్ పార్టి నుండి డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జి జోగారావు కే చలపతిరావు జి బొంజు బాబు కే హరిబాబు ఎల్ నూకరాజు జి వరహలమ్మ కే గౌరీ టీ మునిమా మహిళలు యువకులు పాల్గొన్నారు.

విశాఖ గర్జనలో కార్పొరేటర్ స్వాతి దాస్

అరిలోవ, (విశాఖ సమాచారమ్): వికేంద్రీకరణ కు మద్దతుగా జేఏసీ నిర్వహించిన విశాఖ గర్జనకు 9వ వార్డు కార్పొరేట్ కోరుకొండ వెంకటరత్న స్వాతి దాస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున స్థానిక ప్రజలు తరలివచ్చారు . మూడు ప్రాంతాల అభివృద్ధి కై ఎంతటి భీకరమైన గాలులు వీచిన వర్షం కురిసిన లెక్క చేయకుండా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం మూడు ప్రాంతాల ఆంధ్రుల ఆశల కోసం వికేంద్రీకరణకు మద్దతుగా నిలిచారు.

శనివారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఎల్ఐసి బిల్డింగ్ అంబేద్కర్ విగ్రహం నుండి బీచ్ రోడ్డు లోని వైయస్సార్ విగ్రహం వరకు వికేంద్రీకరణ ఉద్యమంలో భాగంగా విశాఖ గర్జన ర్యాలీలో భారీ జన సమీకరణ పాల్గొన్నారు. వికేంద్రీకరణ తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆ దిశగా పరిపాలనను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నారని, అందులో భాగంగా విశాఖను పరిపాలన రాజధానిగా ప్రకటించి తద్వారా ఉత్తరాంధ్రను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారని, ఉత్తరాంధ్రను అభివృద్ధిలో నడిపించేందుకు విశాఖను పరిపాలన రాజధానిగా చేయాలని ఉత్తరాంధ్ర ప్రజల ఆశయం మేరకు నేడు లక్ష మందితో విశాఖ గర్జనను ఏర్పాటు చేయడం జరిగింది . అందుకు జోరున వర్షం పడుతున్నా ఉత్తరాంధ్ర ప్రజానీకం లెక్కచేయకుండా హాజరయ్యారని, ఇందులో ముఖ్యంగా వివిధ స్వచ్ఛంద సంస్థలు విద్యాసంస్థలు వ్యాపార సంస్థల ప్రతినిధులు భారీ స్థాయిలో నగర ప్రజలు ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థల ఉద్యోగులు తో పాటు జివిఎంసి ఉద్యోగులు కూడా పాల్గొన్నారు .

బాధ్యతారహితంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం వైసీపీ పార్టి తలపెట్టిన కార్యక్రమానికి ఆర్టీసీ సంస్థ వారు సిటి బస్సులను రెగ్యులర్గా వెళ్ళవలసినటువంటి సర్వీసులను ఆపివేసి చాలా బస్సులను తరలించడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు ఉదయం నుండి బస్టాపుల్లో పడిగాపులు కాస్తు ఉన్నారు. కనీస సమాచారం ఇచ్చేందుకు తగరపువలస ఆర్టిసి పాయింట్లో ఉండవలసిన ఉద్యోగి కూడా లేకపోవడం వల్ల సమాచారం అందించడానికి ఎవరూ లేకపోవడం, సమాచారం తెలుసుకోవడానికి అవసరమైన ఎంక్యుయిరీ నెంబర్లు కూడా లేకపోవడం వలన ఉద్యోగులు తగు సమయంలో తమ విధులకు హాజరు కాలేమని, విద్యార్థులు తరగతులకు, పరీక్షలకు ఆలస్యం అవుతామని ఆందోళన చెందుతున్నారు. తగరపువలస లో ఒక వైపు చిరపుంజ ని తలపించేట్టుగా ఆగకుండా పడుతున్న వర్షాలు, మరోవైపు బస్సులు లేకపోవడం దీనికి తగినట్టుగా కనీసం బస్సు షెల్టర్లు కూడా లేకపోవడం తో ప్రజలు చాలా ఇబ్బంది, ఆందోళన పడుతున్నారు. ముందస్తు సమాచారం లేకుండా ఆర్టీసీ వారు ఏయే రూట్లలో ఏయే టైమింగ్స్ లో రావలసిన బస్సులు రద్దు చేయడం చాలా దుర్మార్గమైన చర్య. ముందస్తు సమాచారం ఇవ్వవలసిన బాధ్యత డిపార్ట్మెంట్ దే కదా. సమాచారం బస్సుల సమాచారం తెలుసుకునేందుకు ఎంక్యుయిరీ నెంబర్లు నైనా బోర్డులపై రాసినట్లయితే ప్రజలకు కొంతవరకైనా విషయం తెలుసుకోవడానికి ఉపయోగపడేవి. పూర్తి బాధ్యతా రాహిత్యంతో ప్రవర్తిస్తున్నటువంటి అధికారులు పై చర్యలు తీసుకో వాలని పిట్టా సురేష్, టి.డి. పి. పార్లమెంటరీ సెక్రటరీ కోరారు.

రాజధాని తోనే విశాఖ అభివృద్ధి : అక్కరమాని

అరిలోవ, (విశాఖ సమాచారమ్): పరిపాలన వికేంద్రీకరణకు మద్దతుగా ఏర్పాటు అయిన జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన విశాఖ గర్జనకు మద్దతుగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, వి ఎమ్ ఆర్ డి ఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల ఆదేశాల మేరకు 13 వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం అరిలోవకాలని లాస్ట్ బస్టాప్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుండి 120 ఆటోలో మహిళలు బయలుదేరి హనుమంతవాక , మద్దిలపాలెం మీదుగా వి ఐ పి రోడ్డు నుండి సిరిపురం పెట్రోల్ బంక్ వద్ద చేరుకొని అక్కడి నుండి పాదయాత్రగా బీచ్ రోడ్ లో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్దకు తరలి వెళ్లారు . విజయనిర్మల తోపాటు 13 వ వార్డు కార్పొరేట్ కెల్లా సునీత సత్యనారాయణ , 9 వ వార్డు కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న స్వాతి దాస్ స్థానిక వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

అంతర్జాతీయ హ్యాండ్ వాషింగ్‌ను పురస్కరించుకుని హెచ్‌జీసీ భాగస్వామ్యంతో పీలశ్రీమల ప్రచారం ప్రారంభించిన సెసామీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ చేతుల పరిశుభ్రతా దినం (హ్యాండ్ వాషింగ్ డే) పురస్కరించుకుని లాభాపేక్ష లేని విద్యా మాధ్యమం, సెసామీ స్ట్రీమ్‌కు అనుబంధమైన సెసామీ వర్క్‌షాప్ ఇండియా ఓ ప్రచారాన్ని యునిలివర్, యూకే ప్రభుత్వ విదేశీ, కామన్‌వెల్త్, డెవలప్‌మెంట్ ఆఫీస్ (ఎఫ్‌సీడీఓ) భాగస్వామ్య సంస్థ హైజీన్ అండ్ బిహేవియర్ ఛేంజ్ కొయలిషన్ మద్దతుతో ప్రారంభించింది. దీనిద్వారా చక్కటి పరిశుభ్రత, వ్యాధుల నివారణ ప్రక్రియలను వెల్లడిస్తారు. ఈ మల్టీ మీడియా ప్రచారం అంతర్జాతీయ హ్యాండ్‌వాషింగ్ డే నేపథ్యం 'హెచ్ ఫర్ హ్యాండ్ వాషింగ్ '(హెచ్ అంటే చేతులు కడగడం) కు మద్దతు అందిస్తుంది.

ఇందులో భాగంగా సెసామీ వర్క్‌షాప్ ఇండియా ప్రత్యేకంగా అతి సులభమైనప్పటికీ, అనుసంధానితమైన ఆన్‌లైన్ వనరులు వీడియోలు, పోస్టర్లు, ఈ-బుక్స్‌ను హిందీ, మరాఠీ, తెలుగు, తమిళ భాషలలో విడుదల చేస్తుంది. ఈ మెటీరియల్స్ కుటుంబాలకు సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్, రేడియో ప్రత్యక్ష సేవల ద్వారా కమ్యూనిటీలను చేరుతుంది. సెసామీ స్ట్రీట్‌కు చెందిన ఓ నూతన హిందీ వెర్షన్ 'హెచ్ ఫర్ హ్యాండ్ వాషింగ్' ఇన్నోవేటివ్ డిజిటల్ గేమ్స్‌కు సబ్బుల బ్రాండ్ లైఫ్‌బాయ్ మద్దతు అందించడంతో పాటు దీనిని పాఠశాలల్లో పంపిణీ చేయనుంది. ఈ ప్రచారంలో అత్యంత కీలకంగా రంగురంగుల , ఎక్కువ మంది అభిమానించే సెసామీ మప్పెట్స్ కీలకం కానున్నాయి. ఇవి పిల్లలు, కుటుంబాలలో సానుకూల ఆరోగ్యం, పరిశుభ్రత ప్రవర్తనలను గురించి వెల్లడించనున్నాయి.

యునిలివర్, యూకే ప్రభుత్వ విదేశీ, కామన్‌వెల్త్ డెవలప్‌మెంట్ ఆఫీస్ (ఎఫ్‌సీడీఓ) భాగస్వామ్య సంస్థ హైజీన్ అండ్ బిహేవియర్ ఛేంజ్ కొయలిషన్ (హెచ్‌బీసీసీ) ను 2020లో ప్రారంభించారు. కొవిడ్-19 మహమ్మారికి స్పందనగా దీనిని ప్రారంభించారు.

వర్షం కారణంగా నీట మునిగిన ఇళ్లను పరిశీలించి అధికారులకు దృష్టికి తీసుకెళ్లిన బీడిపి నాయకులు పట్టా సురేష్

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ఎడతెరిపిలేని వర్షాలతో జీవీఎంసీ 13 వార్డు చిట్టివలస ప్రాంతంలో ఒక పెంకే ఇల్లు మరియు రెల్లి వీధిలో రెండు కమ్మ ఇండ్లు పూర్తిగా దెబ్బతిని నివాసయోగ్యానికి వీలు లేకుండా కూలిపోయాయి. అధిక వర్షాల కారణంగా రెల్లి వీధి ప్రాంతంలో వీధుల్లో నీరు నిలిచిపోవడం వల్ల నివాసితులు ఇండ్లలోనికి వెళ్లలేని పరిస్థితి. ఈ పరిస్థితిని తెలుసుకున్న స్థానిక తెలుగుదేశం నాయకులు విశాఖ పార్లమెంటరీ సెక్రెటరీ పిట్ట సురేష్ జీవీఎంసీ జోనల్ కమిషనర్ కి తెలియజేయగా వెంటనే శానిటేషన్ సిబ్బందిని పంపించి అక్కడ పరిస్థితిని తెలుసుకున్నారు. వీధుల్లో నిలిచి ఉన్న నీరు బయటకు వెళ్లడానికి జెసిబి తో నీరు పారడానికి మార్గం చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిట్ట సురేష్ తో పాటు స్థానిక నాయకులు ఆళ్ల రామకృష్ణ , పిల్ల రాజేష్,, సర్పంగ్ రావులు పాల్గొన్నారు.

షుగర్ వ్యాధి ఉంటే కళ్ళు సరిగ్గా కనపడవా

డయాబెటిక్ రెటినోపతి అనేది షుగర్ వ్యాధి వల్ల వచ్చే అధిక రక్తపోటు రెటినాస్‌పై ప్రభావం చూపి దానిని దెబ్బతీసినప్పుడు వస్తుంది. దెబ్బ తిన్న రక్త నాళాలు ఉబ్బి, లీక్ అయ్యే అవకాశం ఉంది. ఇది షుగర్ ఉన్నవారికి దృష్టి సరిగ్గా కనపడకుండా చేస్తుంది. రక్త ప్రవాహం ఆగిపోతుంది. కొన్ని సార్లు, ఇతర రక్తనాళాలు పెరుగుతాయి. కానీ, అవి సాధారణమైనవి కావు. రెండు కళ్ళలో మరింత దృష్టి సమస్యలకి కారణమవుతుందని సెంటర్ ఫర్ సైట్ వైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ మహిపాల్ సింగ్ సచదేవ్ చెబుతున్నారు. షుగర్ ఉన్న వ్యక్తికి వచ్చే కంటి సమస్యలు ఇక్కడ ఉన్నాయి.

ఎవరికైనా కంటి శుక్లం సమస్యలు ఉన్నప్పటికీ, షుగర్ ఉన్న వ్యక్తికి ముందుగానే వస్తుంటాయి. వేగంగా పెరుగుతాయి. డయాబెటిస్ మెల్లిటస్ ప్రాబల్యం పెరగడం వల్ల కంటి శుక్లం సమస్యలు పెరుగుతున్నాయి. కాబట్టి ఈ సమస్య గురించి ముందు నుంచే జాగ్రత్తలు తీసుకోవాలి. వీటి గురించి పూర్తి వివరాలు ముందుగానే వైద్యుడిని అడిగి తెలుసుకోవడం మంచిది.

గ్లకోమా.. దెబ్బతిన్న నరాలు, రక్త నాళాలు దృష్టి సమస్యలకి కారణమవుతాయి. కంటి ఒత్తిడి పెరగడానికి కారణమవుతుంది. దీని వల్ల ద్రవం తప్పనిసరిగా తగ్గదు. గ్లకోమా అత్యంత సాధారణ రక్తాన్ని మందులు నయం చేయగలవు. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు అసలు ఎందుకు వచ్చిందనే విషయాన్ని ముందుగా తెలుసుకోవాలి. ఆ తర్వాత దానికి తగ్గట్లుగా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

డయాబెటిక్ రెటినోపతి.. టైప్ 1, టైప్ 2 డయాబెటిస్ ఉంటే దృష్టి సమస్యలు వస్తుంటాయి. కంటి చూపులోని కీలకమైన రెటినా దెబ్బతినడం వల్ల ఇది వస్తుంది. అందుకే మీకు ఏ డయాబెటిస్ ఉందో ముందుగా కనుక్కోవాలి. ఆ తర్వాత ఆ సమస్యని తగ్గించే జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి జాగ్రత్తలు తీసుకో వాలో ముందుగానే అడిగి తెలుసు కోవడం కూడా చక్కని పరిష్కారం.

మక్యులర్ ఎడెమా.. ఇది సాధారణంగా డయాబెటిక్ రెటినోపతితో కలిసి వస్తుంది. నాళాల గోడలలో చిన్న చిన్న వాపు కారణంగా కంటిలో ద్రవం, రక్తం కారడం వల్ల శాశ్వతంగా చూపు పోతుంది. కాబట్టి ముందు నుంచే ఎప్పటికప్పుడు ఈ సమస్య గురించి తెలుసుకోవడం మంచిదని చెబుతున్నారు నిపుణులు.

సరిగ్గా కనిపించకపోవడం.. షుగర్ కూడా సరిగ్గా కనించ కపోవడానికి కారణమవుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలలో మార్పులు కంటి లెన్స్ ఆకారాన్ని ప్రభావితం చేస్తాయి. దీని వల్ల చూపు సరిగ్గా కనిపించదు.

రోజుకు 5 బొప్పాయి గింజలు తింటే

బొప్పాయి తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని చాలా మందికి తెలుసు. బొప్పాయిలో విటమిన్-ఎ, బి, సి, ఇ, కెలతోపాటు క్యాల్షియం, మెగ్నీషియం, జింక్, ఫోలేట్ వంటి పోషకాలు ఉంటాయి. బొప్పాయిలోని పాటాషియం, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి. బొప్పాయిలో విటమిన్ ఏ పుష్కలంగా ఉంటుంది, ఇది కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బొప్పాయి పండే కాదు, బొప్పాయి గింజలూ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. ఐదు బొప్పాయి గింజలు తీసుకుంటే.. ఐదు తీవ్రమైన వ్యాధులు దూరం అవుతాయని ఆయుర్వేద నిపుణుడు డాక్టర్ అబ్రార్ ముల్తానీ అన్నారు. హెల్తులైన్ ప్రకారం, బొప్పాయి గింజల్లో ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు పుష్కలంగా ఉంటాయి. పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్స్ యాంటీ ఆక్సిడెంట్స్ లాగా పనిచేస్తాయి, ఇవి గుండె సమస్యలను దూరం చేస్తాయి.

డయాబెటిస్‌కు చెక్.. బొప్పాయి పండులానే.. దాని గింజలూ, డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. బొప్పాయి గింజలలో ఉండే మోనోశాచురేటెడ్ కొవ్వులను ఆరోగ్యానికి మేలు చేస్తాయని అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ వెల్లడించింది. బొప్పాయి గింజలను మన డైట్‌లో చేర్చుకోవాలని సిఫార్సు చేసింది.

కొలెస్ట్రాల్ కరుగుతుంది.. బొప్పాయి గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది అధిక బరువు సమస్యను దూరం చేస్తుంది. బొప్పాయి గింజల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ ఉంటాయి. బొప్పాయి గింజలు తీసుకుంటే.. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు కరుగుతాయి.

ఇన్ఫెక్షన్లు నుంచి రక్ష.. ఈ రోజుల్లో ఇన్ఫెక్షన్లు ఎక్కువయ్యాయి. ఇన్ఫెక్షన్లను దూరం చేయడానికి బొప్పాయి గింజలు సహాయపడతాయి. బొప్పాయి గింజలు తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బొప్పాయి గింజలు అనేక రకాల ఫంగల్, ప్యారాసైట్‌లను నిర్వీర్యం చేస్తాయని అనేక పరిశోధనలు స్పష్టం చేశాయి. బొప్పాయి గింజలు అపెండిక్స్ చికిత్సలో సహాయపడతాయని డాక్టర్ అబ్రార్ ముల్తానీ అన్నారు.

కిడ్నీల ఆరోగ్యానికి మంచిది.. బొప్పాయి గింజలు కిడ్నీల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ గింజల్లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కిడ్నీలకు హాని చేసే.. ఆక్సిడేషన్ ఒత్తిడిని తొలగిస్తుంది.

పీళ్లు తినకూడదు..

గర్భిణీ స్త్రీలు, పురుషులు బొప్పాయి గింజలను ఎక్కువగా తీసుకోవద్దని డాక్టర్ అబ్రార్ ముల్తానీ సూచించారు. ఇవి ఎక్కువగా తింటే.. గర్భిణీ స్త్రీలలో గర్భస్రావం, పురుషులలో స్పెర్మ్ క్వాలిటీ దెబ్బతినే ప్రమాదం ఉంది. బాలింతలు కూడా వీటిని తినకూడదని సూచించారు.

ఎన్ని తినాలి..

ఒక రోజులో 1 గ్రాము లేదా 5 బొప్పాయి గింజల కంటే ఎక్కువ తినకూడదని ఆయుర్వేద నిపుణుడు డాక్టర్ అబ్రార్ ముల్తానీ అన్నారు. బొప్పాయి గింజలు పచ్చివి కూడా తినొచ్చు, పొడర్ రూపంలోనూ తీసుకోవచ్చని అంటున్నారు. కానీ, వీటిని తీసుకునే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం మంచిదని సూచించారు.

ఈ ఫుడ్ తింటే.. స్ట్రెస్ మాయం

ఈ బిజిబిజి లైఫ్‌స్టైల్ కారణంగా అన్ని వయస్సుల వారికి స్ట్రెస్ లెవల్స్ బాగా పెరిగిపోతున్నాయి. వ్యక్తిగత, ఉద్యోగ, పిల్లలు, ఆర్థిక విషయాల కారణంగా తీవ్ర ఒత్తిడికి గురవుతూ ఉంటారు. కొన్ని సార్లు స్ట్రెస్‌తో ఇంట్లో వాళ్ల మీద అరిచేస్తూ ఉంటాం. కుటుంబ సభ్యులతో అనవసరం గొడవకు దిగుతూ ఉంటారు. ఒత్తిడి వల్ల ఆందోళనగా, దిగులుగా ఉంటుంది. మానసిక ఒత్తిడి భావోద్వేగాల మీదే కాదు, శరీరం మీదా విపరీత ప్రభావం చూపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. డయాబెటిస్, అధిక బరువు, కుంగుబాటు, ఆందోళన, ఆస్థమా, మతిమరుపు వంటి సమస్యలకూ దారితీస్తుంది. ఒత్తిడితో అకాల వృద్ధాప్యం, అకాల మరణం ముప్పు ముంచుకొస్తుందని అంటున్నారు. కాబట్టి స్ట్రెస్‌ను తగ్గించుకోవటం చాలా అవసరం. స్ట్రెస్ తగ్గించడానికి యోగా, ప్రాణాయామం, ధ్యానం, మ్యూజిక్, డ్యాన్స్ వంటి పద్ధతులు చాలా సహాయపడతాయి.

ఏదైనా సమస్య వచ్చినప్పుడు, ప్రమాదం జరిగినప్పుడు.. మెదడులోని హైపోథాలమస్ రియాక్ట్ అయ్యి నాడీ వ్యవస్థ ద్వారా అడ్రినల్ గ్లాండ్ యాక్టివ్ అవుతుంది. దీంతో అడ్రినలిన్, కార్టిసాల్ హార్మోన్లు విడుదలవుతాయి. దీనివల్ల గుండెవేగం, శ్వాసవేగం, బీపీ పెరుగుతాయి. ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి, మన బాడీలో ఉన్న నేచ్యురల్ ఏర్పాటు. ఎప్పుడో ఒకసారి కొద్ది స్థాయిలో ఎదురయ్యే ఇలాంటి ఒత్తిడి ప్రతిస్పందనలను శరీరం బాగానే తట్టుకుంటుంది. తట్టుకోలేని స్థాయిలో ప్రతిస్పందనలు తరచుగా కలుగుతూనే ఉన్నప్పుడు సమస్య వస్తుంది.

పచ్చి కాయగూరలు, పండ్లు, ఆకుకూరల్లో ఒత్తిడితో పోరాడే గుణాలు పుష్కలంగా ఉన్నాయని ఓ అధ్యయనం వెల్లడించింది. వీటిలో ఎక్కువగా ఉండే మెగ్నీషియం శరీరంలో కార్టిసాల్ (ఒత్తిడి హార్మోన్) స్థాయిలు తగ్గింది.. బీపీని కంట్రోల్‌లో ఉంచుతుంది. మీరు పచ్చి కూరగాయలను, పండ్లను సలాడ్స్, జ్యూస్ రూపంలో తీసుకుంటే.. మీ స్ట్రెస్ లెవల్ కంట్రోల్‌లో ఉంటుంది.

పాలు ఒత్తిడిని దూరం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. పాలలో ఉండే.. లాక్టియమ్ అనే ప్రొటీన్ ఒత్తిడితో పోరాడే శక్తిని శరీరానికి ఇస్తుంది. దీని వల్ల బీపీ కూడా కంట్రోల్‌లో ఉంటుంది. రోజు నిద్రపోయే ముందు పాలు తాగితే హాయిగా నిద్రపడుతుంది. సోయా పాలు తాగే వారికి దీని ద్వారా క్యాల్షియం, పొటాషియం, 'ఎ', 'డి' విటమిన్లు, ప్రొటీన్లు తగినంత లభిస్తాయి.

సిట్రస్ పండ్లలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. రోగ నిరోధక శక్తిని పెంపొందించే 'సి' విటమిన్ ఒత్తిడిని కూడా తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. సిట్రస్ పండ్లు తింటే.. కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో ఒత్తిడి, ఆందోళన దూరం అవుతుంది. మీ డైట్‌లో ఆరెంజ్, నిమ్మకాయ, స్ట్రాబెర్రీ వంటి పండ్లు చేర్చుకోండి.

చేపలు తరచుగా తింటే.. స్ట్రెస్ లెవల్స్ తగ్గడానికి నిపుణులు చెబుతున్నారు. చేపల్లో అధికంగా ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ డీ ఒత్తిడి తగ్గిస్తాయి.

బ్రౌన్ రైస్, ఓట్‌మీల్, గోధుమ బ్రెడ్, కాయధాన్యాలు.. వంటివి మీ డైట్‌లో తీసుకుంటే ఒత్తిడి మాయం అవుతుంది. ఇవి తరచుగా తీసుకుంటే మెదడులో ఎండార్ఫిన్లు (హ్యాపీ హార్మోన్లు) విడుదల అవుతాయి. ఇవి ఒత్తిడితో పోరాడతాయి. ఇవి సెరటోనిన్ అనే మరో హార్మోన్‌ని విడుదల చేస్తాయి, దీంతో స్ట్రెస్ మాయం అవుతుంది.

మీకు ఈ సమస్య ఉందా.. అయితే కంటి చూపు కోల్పోయే ప్రమాదం పొంచి ఉన్నట్లే..?

"నర్వేంద్రియానాం నయనం ప్రధానం" అనేది ప్రతి ఒక్కరూ చెప్పే మాట. అన్ని అవయవాల్లోకెల్లా కళ్లు ప్రధానమైనవి అని దీని అర్థం. కంటి చూపు ఉండి మిగతా అవయవాల లోపాలు ఉన్నా.. కొద్దిపాటి లోపంతో జీవితాన్ని గడపవచ్చు. అదే.. కంటి చూపు లేకపోతే మిగతా పనులు చేయడం అత్యంత కష్టంగా ఉంటుంది.

శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. అందులో కళ్లను మరింత శ్రద్ధగా కాపాడుకోవాలని అంటారు ప్రతి ఒక్కరు. "కళ్లల్లో పెట్టుకుని చూసుకుంటాం", "కంటికి రెప్పలా కాపాడుకుంటాం" అని సామెత. అంటే కంటిని మనం చాలా జాగ్రత్తగా చూసుకుంటాం.

మీ కంటి చూపును ప్రభావితం చేసే 5 ఆరోగ్య సమస్యలు ఏంటంటే: 1. మధుమేహం దీర్ఘకాలిక రక్తంలోని అధిక స్థాయిల్లో ఉండే చక్కెర రెటినాతో సహా శరీరం అంతటా రక్తనాళాలకు హాని కలిగిస్తాయి. రెటినాలోకి ప్రవేశించే చిన్న రక్త నాళాలు చక్కెరను నిరోధించినట్లయితే రక్తస్రావం లేదా లీక్ కావచ్చు. దానిని ఎదుర్కోవడానికి, బలహీనమైన కళ్ల ద్వారా కొత్త రక్త నాళాలు పెరుగుతాయి మరియు రక్తస్రావం కావచ్చు. ఈ కారణం వలన కంటి ద్రవంతో నిండిపోతుంది. ఇది రెటీనా పెద్దదిగా చేస్తుంది. అలాగే కంటి చూపును బలహీనపరుస్తుంది. ఈ పరిస్థితిని డయాబెటిక్ రెటినోపతి అంటారు. దీని ఫలితంగా మధుమేహం కారణంగా రక్త నాళాలు దెబ్బతింటాయి.

2. హైపర్ టెన్షన్ రక్తంలో అధిక చక్కెర స్థాయిల మాదిరిగానే, అధిక రక్తపోటు కూడా రక్త నాళాలను దెబ్బతీస్తుంది. అధిక రక్తపోటు రెటీనాలోని రక్త నాళాలు చిక్కగా మారడానికి కారణం అవుతుంది. ఇది రక్తంలోకి దేరే రక్తాన్ని తగ్గిస్తుంది. తగినంత రక్త ప్రవాహం లేకుండా, కళ్ళలోని సున్నితమైన కణజాలాలను గాయపరుస్తుంది. దీని ఫలితంగా మాక్యులార్ ఎడెమా మరియు విట్రస్ హెమరేజ్, ఆప్టిక్ నరాల గాయం మరియు రెటీనా కింద ద్రవం చేరడం జరుగుతుంది. ఈ పరిస్థితిని హైపర్‌టెన్షన్ రెటినోపతి అంటారు.

3. మల్టిపుల్ స్క్లెరోసిస్ మైలిన్ కోశం, ఇది ఆప్టిక్ నాడిని రక్షిస్తుంది. వివరణ కోసం కళ్ళ నుండి మెదడుకు త్వరిత మరియు ప్రభావవంతమైన సిగ్నల్ ప్రసారంలో సహాయపడుతుంది. రోగనిరోధక వ్యవస్థ ద్వారా దాడి చేయబడుతుంది. ఫలితంగా, సిగ్నలింగ్ రాజీపడుతుంది. ఇది ఆప్టిక్ నరాల వాపుకు కారణమవుతుంది మరియు కంటి చూపు వేగంగా కోల్పోతుంది. దీనిని ఆప్టిక్ న్యూరిటిస్ అంటారు. ఈ పరిస్థితి కంటి కదలికలో నొప్పి, అస్పష్టమైన దృష్టి, రంగు దృష్టి కోల్పోవడం, దృష్టి మధ్యలో రంధ్రం, తలనొప్పి మరియు కొన్ని అరుదైన సందర్భాల్లో అంధత్వం వంటి వాటికి దారితీస్తుంది.

4. థైరాయిడ్ కళ్ళ వెనుక ఉన్న కణాలలో ఉండే గ్రాహకాలు మరియు గ్రేవ్స్ వ్యాధి వంటి థైరాయిడ్ కణాలలో కనిపించే వాటి మధ్య ఉన్న సారూప్యత కారణంగా, అతి చురుకైన థైరాయిడ్ ఆ కణాలకు వ్యతిరేకంగా ప్రతిరోధకాలను కూడా నిర్దేశిస్తుంది. ఇది గ్రేవ్స్ ఆప్తాల్మోపతి లేదా గ్రేవ్స్ ఆర్బిటోపతికి కారణమవుతుంది. కంటి చికాకు, కనురెప్పల వాపు, కండ్లకలక యొక్క ఎరుపు మరియు వాపు, ప్రొప్టోసిస్ మరియు డబుల్ దృష్టి పైన పేర్కొన్న పరిస్థితుల సంకేతాలు. కొన్ని తీవ్రమైన సందర్భాల్లో, కంటి కదలికలో తగ్గుదల మరియు ఆప్టిక్ నరాల కుదింపు, కంటిని అసంపూర్తిగా మూసివేయడం, కార్నియల్ ప్రతిభత్తి మరియు అరుదుగా, దృష్టి కోల్పోవడం కనిపిస్తుంది.

5. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఇతర ఆటో ఇమ్యూన్ వ్యాధులు రుమటాయిడ్ ఆర్థరైటిస్, మరియు సిస్టమిక్ లూపస్ ఎరిథెమాటోసస్ వంటి స్వయం ప్రతిరక్షక రుగ్మతలలో రోగనిరోధక వ్యవస్థ ఒకరి స్వంత శరీర కణజాలంపై దాడి చేయడం ప్రారంభిస్తుంది. అందువల్ల, ఐరిస్, సిలియరీ బాడీ మరియు కోరాయిడ్‌తో సహా యువియా యొక్క వాస్కులర్ భాగాలు తాపజనక ప్రతిచర్యను ప్రదర్శిస్తాయి మరియు పైన పేర్కొన్న పరిస్థితి ఆటో ఇమ్యూన్ యువెటిస్‌కు దారితీస్తుంది. ఇది కంటిలోని ప్రతి భాగాన్ని ప్రభావితం చేస్తుంది మరియు వాపును కలిగిస్తుంది. ఇది ఆకస్మిక దృష్టిని కోల్పోవడం.. తీవ్రమైన నొప్పి మరియు పెరిగిన ఒత్తిడికి దారితీస్తుంది. మీ కళ్ళను ఎలా చూసుకోవాలి?

మీ చేతులతో మీ కళ్ళను రుద్దకుండా చూసుకోండి. ఇది బ్యాక్టీరియాను వ్యాప్తి చేస్తుంది. మీ కళ్ళను తాకడానికి లేదా కాంటాక్ట్ లెన్స్‌లను పెట్టడానికి ముందు ఎల్లప్పుడూ మీ చేతులను కడగాలి. అతినీలలోహిత-A మరియు అతినీలలోహిత-B నష్టం నుండి మీ కళ్ళను రక్షించడానికి, సన్ గ్లాసెస్ ధరించండి. విటమిన్ సి, ఇ, జింక్, కాపర్ వంటి కొన్ని పోషకాలు ఆరోగ్యకరమైన కంటి చూపుకు అవసరం. కాబట్టి, వాటిని మీ ఆహారంలో చేర్చుకోండి. ధూమపానం చేయవద్దు ఎందుకంటే ఇది ఆప్టిక్ నరాలను దెబ్బతీస్తుంది. డిజిటల్ స్క్రీన్‌లకు మీ ఎక్స్‌పోజర్‌ను పరిమితం చేయండి. దీర్ఘకాలిక ఆరోగ్య పరిస్థితుల ప్రమాదాన్ని తగ్గించడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. మంచి జీవనశైలి, ఆహారం మంచి ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైనవి. వ్యాయామం క్రమం తప్పకుండా చేయాలి. డైట్ పాటించాలి. వీటి వల్ల శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉండవచ్చు. అలాగే తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. వీటి వల్ల రాబోయే విపత్తులను ముందుగానే గుర్తించవచ్చు. ముందుగా గుర్తించే చాలా సమస్యలను పరిష్కరించేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయి.

బరువు తగ్గడానికి పర్ఫెక్ట్ వెజిటేబుల్ జ్యూస్

ప్రతి ఒక్కరికీ ఊబకాయం మరియు ఆరోగ్య సమస్యలకు ఆహారమే కారణం. ఆరోగ్యకరమైన జీవనశైలి లేకుండా, ఇది తరచుగా వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఆహారం ప్రతిరోజూ మీ ఆరోగ్యానికి సమస్యగా మారుతోంది. కానీ అధిక బరువు తరచుగా మీ ఆరోగ్యాన్ని నాశనం చేస్తుంది. శరీర ఆకృతి తరచుగా సమస్య. దాన్ని పరిష్కరించడానికి మరియు ఖచ్చితమైన ఆకృతిని పొందడానికి మనం ఏమి చేయాలో చూద్దాం.

ఆరోగ్య రక్షణ కోసం మనం ఆహారంలో కూరగాయలను చేర్చుకోవాలి. కానీ మనం ఊబకాయం మరియు బరువు తగ్గడానికి కూరగాయల రసాన్ని ఉపయోగించవచ్చు. దీని కోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో మీరు చూడవచ్చు. వెజిటబుల్ జ్యూస్ తీసుకోవడం ద్వారా శరీరంలోని అధిక కొవ్వును పరిష్కరించుకోవచ్చు.

బరువు తగ్గాలనుకునే వారికి దోసకాయ రసం ఒక బెస్ట్ హెల్త్ డ్రింక్. ప్రకృతి ప్రసాదించిన ఈ కూరగాయ మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉత్తమమైనది. ఎక్కువ శ్రమ లేకుండా మన ఇంటి తోటలో దోసకాయ పండించవచ్చు. దోసకాయలో 95% నీరు ఉంటుంది. ఇది మీ శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడానికి కాల్షియం, మెగ్నీషియం, జింక్, విటమిన్ సి మరియు బిలను కలిగి ఉంటుంది. దోసకాయ రసం శరీరంలోని కొవ్వును విచ్ఛిన్నం చేయడంలో కూడా సహాయపడుతుంది. రోజుకు ఒకసారి దోసకాయ రసాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా మీ ఊబకాయాన్ని అదుపులో ఉంచుకోవచ్చు.

క్యారెట్ జ్యూస్ బరువు తగ్గించే ఉత్తమ సహజ సాధనాల్లో ఒకటి. ఇది మెరుగైన జీవక్రియను ప్రోత్సహిస్తుంది మరియు కొవ్వును తగ్గించడానికి శరీరాన్ని ప్రేరేపిస్తుంది. క్యారెట్ విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ మరియు యాంటీ ఆక్సిడెంట్లతో కూడిన కూరగాయలు. క్యారెట్ జ్యూస్ ద్వారా విటమిన్ ఎ, సి, ఇ, కె, మెగ్నీషియం, పొస్పరస్, జింక్ మరియు మాంగనీస్ మన శరీరంలోకి చేరుతాయి. క్యారెట్ బరువు తగ్గడానికి ఆరోగ్యకరమైన కూరగాయల రసాలలో ఒకటిగా చెప్పవచ్చు.

వెజిటబుల్ జ్యూస్‌లు తీసుకోవడం ద్వారా బరువు తగ్గాలనుకునే వారికి క్యాబేజ్ జ్యూస్ చక్కని ఎంపిక. క్యాబేజ్ జ్యూస్ బరువు తగ్గడానికి మరియు మనకు మంచి ఆరోగ్యాన్ని అందించడంలో సహాయపడుతుంది. శరీరానికి అవసరమైన ముఖ్యమైన ఖనిజాలు మరియు పోషకాలు క్యాబేజ్ రసంలో లభిస్తాయి. క్యాబేజ్ జ్యూస్ తక్కువ క్యాలరీలు కలిగిన వెజిటేబుల్ కాబట్టి ఎక్కువ మోతాదులో తీసుకోవచ్చు. రసం సిద్ధం చేసేటప్పుడు, మీరు రుచి కోసం కొద్దిగా అల్లం మరియు నిమ్మకాయను జోడించవచ్చు. క్యాబేజ్ జ్యూస్ బరువు తగ్గడానికి మాత్రమే కాకుండా అన్ని శారీరక కార్యకలాపాలకు మంచిది.

బీట్‌రూట్ రసం దాని పోషక విలువలకు ప్రసిద్ధి చెందింది. బరువు తగ్గడానికి ఇది ఉత్తమమైన కూరగాయల రసాలలో ఒకటి. బీట్‌రూట్‌లో ఖనిజాలు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు ఎ, సి, కె, బీటా కెరోటిన్ మరియు పాలీఫెనాల్స్ పుష్కలంగా ఉన్నాయి. బీట్‌రూట్ జ్యూస్ బెల్లీ ఫ్యాట్ మరియు బిఎసినిటీని తగ్గించడానికి మరియు శరీరంలో బ్లడ్ వాల్యూమ్‌ను పెంచడానికి మంచిది.

బచ్చలికూర ఆరోగ్యకరమైన కూరగాయలలో ఒకటి. శరీరానికి పోషకాలను సమర్థవంతంగా అందిస్తుంది. పాలకూర రసంలో విటమిన్లు మరియు ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. బరువు తగ్గడానికి ఇది ఉత్తమమైన కూరగాయల రసాలలో ఒకటి. శరీరంలోని కొవ్వును కరిగించడానికి పాలకూర రసం ఉత్తమం. ఇందులోని పీచుపదార్థాలు జీర్ణక్రియ ప్రక్రియను పటిష్టం చేసి, బరువు తగ్గడానికి సహకరిస్తాయి. బచ్చలికూరలో యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. జ్యూస్‌ను తయారుచేసేటప్పుడు కొంచెం నిమ్మరసం కలుపుకుంటే రుచికరంగా ఉంటుంది.

కాకరకాయ చాలా మందికి ఇష్టం లేని కూరగాయ. అయితే బరువు తగ్గాలనుకునే వారు కాకరకాయ తప్పనిసరిగా తీసుకోవాలి. మీరు మీ ఆహారంలో చేర్చుకోగల అత్యంత పోషకమైన కూరగాయలలో ఇది ఒకటి. కాకరకాయ రసంలో బరన్, మెగ్నీషియం, పొటాషియం మరియు విటమిన్ సి వంటి పోషకాల నిల్వ ఉంటుంది. ఇది ఫైబర్ యొక్క గొప్ప మూలం కూడా. ఈ పోషక విలువలున్న కూరగాయ బరువు తగ్గడానికి ఒక గొప్ప మార్గం. పొట్లకాయ సారం కొవ్వు కణాల స్థానభ్రంశంలో సహాయపడే భాగాలను కలిగి ఉంటుంది మరియు కొత్త కొవ్వు కణాల నిర్మాణం మరియు పెరుగుదలను నిరోధిస్తుంది. పొట్లకాయ ఊబకాయం చికిత్సకు సహజమైన ఏజెంట్‌గా కనిపిస్తుందని పోషకాహార నిపుణులు స్వయంగా ధృవీకరిస్తున్నారు.

ఉసిరి రసం శరీరం యొక్క జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది, తద్వారా శరీరంలో కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గిస్తుంది. బరువు తగ్గే ప్రయోజనాలను పొందేందుకు మరియు రోజంతా మిమ్మల్ని శక్తివంతంగా ఉంచడానికి ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు ఉసిరి రసాన్ని అందులో ఒక చుక్క తేనె కలిపి త్రాగాలని సూచించబడింది.

కలబంద రసం మీ జీవక్రియకు తక్షణ ప్రోత్సాహాన్ని ఇస్తుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బరువు తగ్గడమే కాకుండా మీ జుట్టు ఆరోగ్యంగా మరియు చర్మం మెరుస్తూ ఉంటుంది.

కాకినాడలో ఆకాష్ బైజుస్ తొలి శాఖ ప్రారంభం

రాష్ట్రంలో 10వ కేంద్రం ఆవిష్కరణ

కాకినాడ, (విశాఖ సమాచారమ్): విద్యా రంగంలో అగ్రగామి సంస్థగా నీట్, జేఈఈ ఫలితాల్లో ప్రతియేటా ఉత్తమ ర్యాంకులు సాధించి జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన ఆకాష్ బైజుస్ సంస్థ ఇప్పుడు కాకినాడలో తమ తొలి బ్రాంచ్ ను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రధాన నగరాలలో విస్తరించి ఉన్న ఆకాష్ దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించి 75 బ్రాంచ్ గా ప్రారంభించినట్టు రీజనల్ సేల్స్ గ్రేట్ హెడ్ మందాడి భరత్ కుమార్ ప్రారంభించారు. ఆపరేషన్ హెడ్ అరబింద్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ కుమార్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో దాదాపు 305 శాఖలు కలిగి ఉందని, ప్రస్తుతం కాకినాడలో 9 తరగతి గదులతో కూడిన నూతన ప్రాంగణంలో సుమారు 808 మంది విద్యార్థులు విద్యను అభ్యసించే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాకినాడ భాస్కర్ నగర్ లోని లక్ష్మి టవర్స్ లో ఈ నూతన శాఖను రీజనల్ సేల్స్ గ్రేట్ హెడ్ మందాడి భరత్ కుమార్ ప్రారంభించారు. అనేక మంది వైద్యులను ఐఐటి లుగా తయారు చేసేందుకు పాన్ ఇండియా నెట్వర్క్ నాణ్యమైన విద్యా ప్రమాణాలు అందిస్తున్నట్టు పేర్కొన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం ప్రత్యేక విద్యా విధానం ద్వారా నూతన సాంకేతికతతో శిక్షణా తరగతులు కొనసాగిస్తామని తెలిపారు. ఆకాష్ బైజుస్ లో అడ్మిషన్ పొందాలనుకునేవారు తాము నిర్వహించే ఇన్సైట్ అడ్మిషన్ కం స్కాలర్షిప్ ప్రోగ్రాం లేదా ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ పరీక్ష ద్వారా అడ్మిషన్ పొందవచ్చునన్నారు. 34 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన తమ సంస్థ ద్వారా లక్షలాదిమంది వైద్యులు, ఇంజనీర్లుగా తీర్చిదిద్దగలరని మేనేజింగ్ డైరెక్టర్ ఆకాష్ చౌదరి తెలిపారు. అలాగే నిరుపేద బాలిక విద్యార్థులకు చేయూత నిచ్చే దిశలో తల్లిదండ్రులు లేని,నిరుపేద బాలిక విద్యార్థులకు ఆజాద్ క అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 2000 మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు ఈ ఏడాది నుండి ఆకాష్ సంస్థ ప్రతిపాదించిందని ఆకాష్ బైజుస్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు ..ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏరియా బిజినెస్ హెడ్ రవికిరణ్, అసిస్టెంట్ డైరెక్టర్ వై లక్ష్మీనారాయణ, కార్పొరేట్ మేనేజర్ వివేక్ శుక్ల తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు లైఫ్ టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డ్స్

అమరావతి: 2021 నవంబరు 1న... రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు...

రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత పురస్కారాలుగా ఈ అవార్డులు ప్రదానం చేయటం అందరికీ తెలుసు.

వివిధ రంగాల్లో సామాన్యులుగా ఉన్న అసామాన్యులను ఎంపిక చేసి... తొలి సారి ఇస్తున్న అవార్డుల్లో... 62 సంస్థలకు, లేదా వ్యక్తులకు తొలి అవార్డుల్ని అందజేశాం.

ప్రధానంగా మన గ్రామం, మన వ్యవసాయం, మన కళలు, సాహిత్యం, సంస్కృతి సంప్రదాయాలు, సమాజ సంక్షేమం అభివృద్ధి... ఇలాంటి రంగాల్లో వారి జీవితాలను అర్పించిన మహనీయులకు ఈ అవార్డులు ప్రదానం చేయటం అందరికీ తెలుసు.

2022 నవంబరు 1న, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా...

ఇవ్వనున్న అవార్డుల కోసం... మొత్తంగా 30 అవార్డులు ప్రకటిస్తున్నాం.

కమిటీ సిఫార్సులు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆమోదం పొందినమీదట ఈ పురస్కారాల ప్రకటన చేస్తున్నాం.

ఇందులో 20... జీవిత సాఫల్య పురస్కారాలు(లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్ అవార్డులు)

10... సాఫల్య పురస్కారాలు(ఎచీవ్‌మెంట్ అవార్డులు).

1) వ్యవసాయం

1) ఆదివాసీ కేష్యూనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ

సోడెం ముక్కయ్య బుట్టాయగూడెం, ఏలూరు జిల్లాకు.

2) కుశలవ కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ

ఎ.గోపాలకృష్ణబీ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు

3) అన్నమయ్య మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

జయబ్బనాయుడు, తలుపల గ్రామం, ఏలేరు మండలం, అన్నమయ్య జిల్లాకు.

4) అమృత ఫల ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ,

కె.ఎల్.ఎన్. మౌక్తిక, సబ్బవరం, అనకాపల్లి జిల్లాకు

5) కట్టమంచి బాలకృష్ణారెడ్డి,

కట్టమంచి గ్రామం, చిత్తూరు జిల్లాకు... కమిటీ సమాలోచనల తరవాత తుది జాబితాగా ప్రతిపాదించటం జరిగింది.

వీరందరికీ వైయస్సార్ ఎచీవ్‌మెంట్ అవార్డులు ప్రకటిస్తున్నాం.

2) కళలు సంస్కృతి విభాగంలో...

1) కళాతపస్వి, నిందు తెలుగుదనం ఉట్టిపడే తెలుగువాడు... కె.విశ్వనాథ్‌కి.

2) బడుగు బలహీన వర్గాల కోసం, గ్రామం కోసం, పేదల కోసం... నిరంతరం తపించి జీవితాన్ని అర్పించిన ఆర్. నారాయణమూర్తికి.

వైయస్సార్ జీవిత కాల పురస్కారాలను ప్రకటిస్తున్నాం.

3) సుప్రసిద్ధ రంగస్థల కళాకారుడు నాయుడు గోపీకి.

4) మన కలంకారీకి మరోసారి గౌరవం ఇస్తూ... పెడన నేతన్న పిచుక శ్రీనివాస్‌కు

5) దేశవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన ఉదయగిరి ఉడెన్ కట్లరీ... అందే వంటింట్లో వాడే చెక్క వస్తువుల తయారీలో శ్రీమతి షేక్ గౌసియా బేగంకి... వైయస్సార్ ఎచీవ్‌మెంట్ అవార్డులను ప్రకటిస్తున్నాం.

3) సాహిత్య సేవలో...

1) విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్‌బీ

2) ఎమెస్కో ప్రచురణాలయానికి...

3) రచయిత డాక్టర్ శాంతి నారాయణకి.

వారి సేవలకు జీవిత కాల సాఫల్య పురస్కారాలను ప్రకటిస్తున్నాం.

4) మహిళా సాధికారత రక్షణ విభాగంలో...

1) ప్రజ్వల ఫౌండేషన్ సునీతా కృష్ణన్‌గారికి...

2) ఉయ్యూరుకు చెందిన శిరీషా రీహేబిలిటేషన్ సెంటర్ వారికి... వైయస్సార్ లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్ అవార్డు ప్రకటిస్తున్నాం.

3) ఇక మూడో అవార్డును దిశ పోలీసింగ్‌కు ప్రకటిస్తున్నాం. నేరం జరగక ముందు, జరుగుతోందనే సమాచారం ఉన్నప్పుడు... ఒక బాలిక లేదా మహిళ ఆపదలో ఉన్నప్పుడు... వెంటనే వారిని ఆదుకునే వ్యవస్థగా... మన ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్‌గారి చొరవతో, ఆయన మానస పుత్రికగా దిశ యాప్ రూపొందింది.

దిశ యాప్‌ద్వారా వచ్చిన ఎస్‌వోఎస్‌ను అందుకున్న వెంటనే నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకుని కాపాడిన అయిదుగురు పోలీసులకు... ఈ ఏడాది వైయస్సార్ ఎచీవ్‌మెంట్ అవార్డును ఉమ్మడిగా ప్రకటించటం జరుగుతోంది.

రవాడ జయంతి ఎస్‌పీవీ లక్ష్మీనారాయణ రాయుడు సుబ్రహ్మణ్యం, హజ్రతయ్యబీ పి.శ్రీనివాసులు... వీరికి సంయుక్తంగా వైయస్సార్ ఎచీవ్‌మెంట్ అవార్డుకు ఎంపిక చేయటం జరుగుతోంది.

5) విద్యా రంగం నుంచి...

ఇంప్రూవ్‌డ్ అవసరం లేని విద్యా సంస్థలు రెండింటికి...

1) మదనపల్లి రిషీ వేలీ విద్యా సంస్థకు

2) కావలి జవహర్ భారతి విద్యా సంస్థకు

వైయస్సార్ లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్ అవార్డు ప్రకటిస్తున్నాం.

3) వ్యక్తిత్వ వికాసం... ఆలోచన ప్రధానం... మనస్తత్వ శాస్త్రాల నిపుణుడు శ్రీ బి.వి.పట్టాభిరాంకి. లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్ అవార్డును ప్రకటిస్తున్నాం.

4) బ్యాంకింగ్ రంగంలో వేల మంది ప్రవేశానికి దారి చూపిన దార్శనికుడు, మంచి మాస్టారు... నంద్యాలకు చెందిన దస్తగిరి రెడ్డిగారికి... వైయస్సార్ ఎచీవ్‌మెంట్ అవార్డును ప్రకటిస్తున్నాం.

5) మీడియా అవార్డులు

సీనియర్ పాత్రికేయులు

1) భండారు శ్రీనివాసరావు, 2) సతీశ్ చందర్ 3) మంగు రాజగోపాల్ 4) ఎంఆవీ ప్రసాదరెడ్డి

ఈ నలుగురికీ వైయస్సార్ లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్ అవార్డులు ప్రకటిస్తున్నాం.

6) వైద్య రంగంలో విప్లవాలకు అంటుకట్టిన

1) డాక్టర్ బి. నాగేశ్వరరెడ్డి, ఏఐజికి... ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వారికి

2) డాక్టర్ వరప్రసాదరెడ్డి, శాంతా బయోటెక్ వారికి (హెపటైటిస్%--%బి వ్యాక్సిన్)

3) భారత్ బయోటెక్ డాక్టర్ కృష్ణ ఎల్లా, సుచిత్ర ఎల్లాలకు... (కోవాక్సిన్)

4) అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ శ్రీ ప్రతాప్ సి రెడ్డిగారికి...

5) ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ తరపున గుళ్ళపల్లి నాగేశ్వరరావుగారికి...

ఈ అయిదు సంస్థలు/వ్యక్తులకు వైయస్సార్ లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్ అవార్డులు ప్రకటిస్తున్నాం.

7) పారిశ్రామిక రంగంలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన గ్రంథి మల్లికార్జునరావుకి.

1) వైయస్సార్ లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు ప్రకటిస్తున్నాం.

ఇందులో రంగాల వారీగా చూస్తే... వ్యవసాయానికి 5 సంస్కృతి సంప్రదాయాలకు 5 మహిళా సాధికారత, రక్షణకు 3 తెలుగు భాషకు 3 విద్యా రంగానికి 4 మీడియా నుంచి 4 వైద్య రంగానికి 5 పరిశ్రమకు 1 అవార్డుల్ని ఇవ్వటం జరిగింది.

ఈ మీడియా సమావేశంలో సమాచార శాఖ కమిషనర్ టి. విజయకుమార్ రెడ్డి, అవార్డుల కమిటీ మెంబర్- కన్వీనర్ బాలసుబ్రమణ్యం రెడ్డి పాల్గొన్నారు.

సమాజంలో వైద్యుని స్థానం ఉత్కృష్టం : డాక్టర్ జెసి నాయుడు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): సమాజంలో వైద్యుని స్థానం ఉత్కృష్టమైన దనిఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జెసి నాయుడు పేర్కొన్నారు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్, ప్రముఖ వైద్యులు డాక్టర్ జాద శ్రీకాంత్‌లు జెసి నాయుడును దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ జెసి నాయుడు మాట్లాడుతూ వైద్యరంగంకు సంబంధించి అత్యున్నతంగా ఇండియన్ మెడికల్ సర్వీస్ వంటిది ఉంటే బాగుంటుందని, చట్టసభల్లో ప్రాతినిధ్య వహించేందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా శాసనమండలి ద్వారా సేవచేసే అవకాశం ఉన్నట్లుగా వైద్యులకు అవకాశం ఉంటే బాగుంటుందని అభిలషించారు. వైద్యులు అందరూ తమ వృత్తిని ఎంతో పవిత్రంగా భావిస్తారని, రోగుల పట్ల ఆదరణ చూపుతూ ఆసుపత్రిని దేవాలయంగా భావిస్తారని పేర్కొన్నారు. సమాజంలో ఆహారహం సేవలందించే వైద్యులకు వృత్తి విషయంలో స్వేచ్ఛ కల్పిస్తే బాగుంటుందని అన్నారు. ప్రతీ ఏడాది వివిధ రూపాల ద్వారా ఫైర్ సర్వీసుల వంటి నిబంధనలు విధిస్తూ ఆసుపత్రుల తనిఖీలు నిర్వహించే స్థానంలో ఐదేళ్లకు ఒకసారి గరిష్టంగా అటువంటి తనిఖీలు ఏర్పాటుచేస్తే బాగుంటుందనే నిర్ణయాన్ని వెలిబుచ్చారు. రానున్న రోజుల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ద్వారా అందరి సహకారంతో సేవలందిస్తానని తెలియచేసారు.

ఉత్తరాంధ్రకు గుర్తింపు : రాజగోపాల్

జర్నలిజం లో డాక్టర్ వైఎస్సార్ లైఫ్ టైమ్ ఎచీవ్ మెంట్ అవార్డు పొందిన మంగు రాజగోపాల్ ఉత్తరాంధ్రకు చెందినవారు. 1953 లో జన్మించిన ఆయన స్వస్థలం శ్రీకాకుళం కాగా స్థిరపడ్డ ఊరు విశాఖపట్నం. శ్రీకాకుళం మునిసిపల్ స్కూలులో ప్రాథమిక విద్యాభ్యాసం చేశారు. విశాఖపట్నం మిసెస్ ఏవిఎన్ కళాశాలలో బి.కాం చదివారు. తెలుగు భాష, సాహిత్యాల పట్ల ఎనలేని అభిమానం ఉన్న రాజగోపాల్ హైస్కూలు, డిగ్రీ చదివే రోజుల్లోనే ఎన్నో కథలు రాశారు. ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి వార పత్రికల్లో, తరుణి, వసుధ వంట ఎన్నో మాస పత్రికల్లో ఆయన కథలు అచ్చయ్యాయి.

1976 లో హైదరాబాద్ ఈనాడు లో సబ్ ఎడిటర్ ట్రయినీగా రాజగోపాల్ పాత్రికేయ ప్రస్థానం ప్రారంభమైంది. ఈనాడు, ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్ ప్రెస్, ఆంధ్రభూమి, సూర్యప్రభ, ఆంధ్రజ్యోతి, ఆదాబ్ హైదరాబాద్, మన తెలంగాణ పత్రికల్లో, ఏబిఎన్, హెచ్ ఎంటీవీ చానెళ్లలో ట్రయినీ మొదలుకొని ఎడిటర్ స్థాయి వరకు ఎన్నో హోదాల్లో పని చేశారు. దాదాపు 45 ఏళ్ల పాత్రికేయ ప్రస్థానంలో సగం కాలం విశాఖపట్నంలో, సగం కాలం హైదరాబాద్ లో గడిచింది.

దాదాపు 35 సంవత్సరాలు పత్రికారంగంలో ఒక వెలుగు వెలిగిన జిల్లా టాబ్లాయిడ్స్ కి ఓం ప్రథమంగా నాంది పలికింది రాజగోపాల్ గారే. ఆయన ఆంధ్రభూమి, విశాఖపట్నం న్యూస్ ఎడిటర్ గా ఉన్నప్పుడు కేవలం ఆ ఎడిషన్ కే పరిమితం చేస్తూ 'ఆంధ్రభూమి అనుదిన అనుబంధం' పేరుతో జిల్లా వార్తల కోసం టాబ్లాయిడ్ సైజులో అనుబంధాలు ప్రారంభించి చరిత్ర సృష్టించారు.

వర్తమాన రాజకీయాలపై పదునైన వ్యంగ్యాస్త్రాలు ఎక్కుపెట్టడంలో రాజగోపాల్ ది అందె వేసిన చేయి. ఆంధ్రజ్యోతి హైదరాబాద్ ఎడిషన్ పని చేస్తున్నప్పుడు ఆదివారం అనుబంధంలో 'సరదాకి' శీర్షికలో అయిదేళ్ల పాటు రాజగోపాల్ రాసిన రాజకీయ వ్యంగ్య రచనలు ఆయనకు ఎనలేని పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాయి. ఈ రచనలు 'సరదాకి' పేరుతోనే పుస్తకంగా కూడా వచ్చింది.

వ్యంగ్య రచనలో రాజగోపాల్ ప్రతిభకు గుర్తింపుగా హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఆయనకు ఉత్తమ హాస్య రచయిత అవార్డుతో సత్కరించింది. శ్రీకాకుళం జిల్లా అవతరణ స్వర్ణోత్సవాల సందర్భంగా 2000 లో అనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజగోపాల్ ని శ్రీకాకుళం జిల్లాకి చెందిన ఉత్తమ జర్నలిస్టుగా స్వర్ణోత్సవాల వేదికపై సత్కరించారు. వర్కింగ్ జర్నలిస్టుగా రాజగోపాల్ నాలుగు దశాబ్దాల ప్రస్థానానికి గుర్తింపుగా 2017లో తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు రాజగోపాల్ ని రవీంద్రభారతిలో జరిగిన ఒక సభలో సత్కరించారు. ఇంకా హైదరాబాద్ లో కిన్నెర వంటి ప్రముఖ సాంస్కృతిక సంస్థల నుంచి కూడా ఆయన సత్కారాలు అందుకున్నారు.

" ఇది ఉత్తరాంధ్ర జర్నలిస్టులకు ప్రభుత్వ గుర్తింపుగా భావిస్తున్నాన"ని డా.వైఎస్సార్ జీవిత సాఫల్య అవార్డు గురించి రాజగోపాల్ వ్యాఖ్యానించారు.

ఇంటింటికి నాణ్యమైన నీటి సరఫరా

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లాలో జల్ జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికీ అందించే మంచినీటి విషయంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని కాకినాడ ఎంపీ వంగా గీత పేర్కొన్నారు. కాకినాడ కలెక్టరేట్ కోర్టుహాల్‌లో జల్ జీవన్ మిషన్‌పై కలెక్టర్ డా. కృతికా శుక్లా అధ్యక్షతన జిల్లా జల, పారిశుద్ధ్య మిషన్ (డీడబ్ల్యూఎస్ఎం) సమావేశం జరిగింది. జిల్లాలో జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులు, వాటిలో పురోగతి తదితర అంశాలపై గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, డ్వామా, వ్యవసాయం, విద్య, విద్యుత్ తదితర సంస్థల అధికారులతో సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ వంగా గీత మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయిని అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో అమలవుతున్న జల్ జీవన్ మిషన్-హర్ ఘర్ జల్ కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు గ్రామస్థాయి నీరు, పారిశుద్ధ్య కమిటీలు కీలకపాత్ర పోషించాలని పేర్కొన్నారు. గ్రామ సభలు నిర్వహించి గ్రామస్థాయి ప్రణాళికలు, నీటి నాణ్యత పరీక్షలు, పర్యవేక్షణ, ప్రజా భాగస్వామ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సహకారం, సమన్వయంతో మిషన్‌లో పురోగతికి కృషిచేయాలన్నారు. ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీటిని అందించి.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం జల్ జీవన్ మిషన్ లక్ష్యమని ఎంపీ పేర్కొన్నారు.

పనుల వేగవంతానికి చర్యలు

కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో జల్ జీవన్ మిషన్ కింద రూ. 245 కోట్ల అంచనాలతో 565 పనులు మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటికే 148 పనులు పూర్తికాగా మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వారం వారీగా లక్ష్యాలను నిర్దేశించుకొని పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. కొత్తగా 104 ఆవాసాలకు సంబంధించిన పనులకు ప్రతిపాదనలు రూపొందించినట్లు వెల్లడించారు. ఇప్పటికే జిల్లాలో 30 గ్రామాలు హర్ ఘర్ జల్ గ్రామాలుగా ప్రకటించినట్లు వివరించారు. కుళాయి కనెక్షన్ ఇవ్వడం ఎంత ముఖ్యమో ఆ కనెక్షన్ ద్వారా అత్యంత నాణ్యమైన మంచినీటిని అందించడం అంతకంటే ముఖ్యమని.. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మార్గదర్శకాలకు అనుగుణంగా సోర్స్, ట్యాప్ శాంపిళ్లను తీసుకొని పరీక్షలు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీలకు అందించిన ఫీల్డ్ టెస్ట్ కిట్లు (ఎఫ్‌టీకే) ద్వారా పీహెచ్, కాఠిన్యత, ఆల్కలినిటీ, క్లోరైడ్ తదితర పరామితులను పరీక్షిస్తున్నట్లు వివరించారు. ప్రజారోగ్యంతో ముడిపడిన నీటి పరీక్షల విషయంలో అప్రమత్తతతో వ్యవహరించాలని కలెక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎం.శ్రీనివాస్‌బీ డ్వామా పీడీ, డీపీవో ఎ.వెంకటలక్ష్మి, డీఈవో డి.సుబ్రత, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, జనీడీఎస్ పీడీ కె.ప్రవీణ, డీఎంహెచ్‌వో డా. ఎం.శాంతిప్రభ తదితరులు హాజరయ్యారు.

అబ్దుల్ కలామ్ 91వ జయంతి వేడుకలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): భారత దేశపు ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్త మరియు 11వ భారత రాష్ట్రపతి ఏ. పి. జె. అబ్దుల్ కలామ్ అని నియోజకవర్గం బీసీ సేన అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు. అబ్దుల్ కలామ్ 91వ జయంతి సందర్భంగా ద్రాక్షారామ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యాట్ల మాట్లాడుతూ భారత రాష్ట్రపతి పదవికి ముందు, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ పెవలప్మెంట్ ఆర్గనైజేషన్ మరియు ఇస్రో లో ఒక ఎరో స్పేస్ ఇంజనీర్ గా పనిచేశారు. భారత దేశం యొక్క మిసైల్ మాన్ గా పిలవబడే కలామ్ ను పౌర పురస్కారమైన భారత రత్న అవార్డుతో మనదేశం సత్కరించిందని తెలిపారు. ఇటు పంచె మహనీయులను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మొహమ్మద్ జాఫర్, మొహమ్మద్ బాఖర్, మొహమ్మద్ కాసింహుస్సైన్, తల్లాడ జగన్నాథరావు, నాయుడు ప్రసాద్, సూధంసెట్టి గంగాధర్, గంపల వెంకట సోమరాజు, మేడిసెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

SITUATION VACANT
Medical representative for 41 yrs old reputed organizagtion at Vizianagaram.
Call :8685663763

DRY FRUITS
Sri Lalithambika "Nutri Home DRY FRUITS. Badam Rs.680/- Cashew Rs. 680/-
Call :7680039666

REQUIRED
COOK (Male / Female) for hostel at Vizianagaram.
Call :9177734568

FOR SALE (HOUSE)
145Sqrd Individual house available at Babametta, Vizianagaram.
Call :8500528021

FOR SALE (SITE)
150Sqft 24x60 North facing site at Padmavathi nagar, near Sachivalayam, Vizianagaram
Call :8500528021

FOR SALE (HOUSE)
22x48 North facing Individual house available at Babametta, Vizianagaram.
Call :8500528021

Flat For sale:
B5 Layout, Seethammadhara, Near Port stadium East gate."Only 3 floors. Each floor 2 flats only. Over twenty years old. UDS.50.37 sq yds."Lift facility with two scooten parking. Rs. 55 lakhs contact: Sastry 9848197197

Flat For sale
Babametta 2000 sft south faceing 1 flor trible bed room aviable if u want pls call me my contact no 8500528021

Flat For sale
Phool bag area 40×60, 267 sqd West facing ,only 16500 any interest
call me now 8500528021

Flat For sale
Prakruti Realesate YSR nagar.vuda bit South facing 36×45-180sqd just 9500

Flat For sale
VUDA PLOT SALE AT PM PALEM VIZAG"Location : Siddartha Nagar layout"Pm palem to Baba college Road."Pm palem Lost Bustand near."North Facing"Iso Sqyds "Sqyd (9500/- site rate Negotiable. "Ready for construction " Contact"MN Real Estate"9441114657

Flat For sale
1360 sq feet . 5ai ratana highest.3bhk celling.. cobordes.. 1st floor.101.. Beside MH school.vizianagram.

Flat For sale
85 cents"Per cent 3 lakhs"East facing "Sangivalasa,tagar apuvallasa"
Contact No: 8500528021

Flat For sale
Site for sale at roluguntla 30 acres with cachew trees (7 lakhs income this year) and coconut trees with farm house "Rs.35lakhs per acre

Flat For sale
Babametta individual house 130 sqrd west faceing if u want pls call me my contact no 8500528021

Flat For sale
Padmavathi nagar 200 sqrd east faceing if u want pls call me my contact no 8500528021

ఈ క్రాప్ తనిఖీ చేసిన కలెక్టర్ సూర్యకుమారి

విజయనగరం: ఈ క్రాప్ సమోదును జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి శనివారం తనిఖీ చేశారు. ప్రతీ రైతు వివరాలను వ్యక్తిగతంగా పరిశీలించారు. జామి తాశీల్దార్ కార్యాలయంలో, ఆ గ్రామానికి చెందిన రైతులతో మాట్లాడి, రికార్డుల్లో నమోదు చేసిన వివరాలను తనిఖీ చేశారు. భూముల సర్వే నంబర్లు, పొలాల విస్తీర్ణం, రైతులు ఏ రకం పంటను ఎంత విస్తీర్ణంలో వేశారో, విత్తనాలు ఎక్కడ తీసుకున్నారో తదితర వివరాలు తెలుసుకున్నారు. ఆయా భూములకు సీటి సదుపాయంపైనా ఆరా తీశారు. ఈ వివరాలను రికార్డుల్లో తనిఖీ చేసి, సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. తమ పంటను రైతులు ఎక్కడైనా విక్రయించే స్వేచ్ఛ ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.

విశాఖ గర్జనకు తీరబివెళ్లిన పరవాడ వైకాపా నాయకులు

పరవాడ, (విశాఖ సమాచారమ్): వికేంద్రీకరణకు మద్దతుగా విశాఖ నగరంలో శనివారం జరిగిన విశాఖ గర్జన సభకు పరవాడ వైకాపా నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పర్యాటక శాఖ మంత్రి రోజా ను రాష్ట్ర సీఆర్సీ సభ్యులు పైల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డపు చిన్నారావు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

పరిశుభ్రతతో రోగాలు దూరం

విజయనగరం: సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవడం ద్వారా, రోగాలను కడిగేయచ్చని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి అన్నారు. జామి మండలం కుమరాం లోని కెజిబివిలో, శనివారం గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థినిలు ముందు తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని కోరారు. ఇందుకోసం చేతులను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. సబ్బుతో చేతులు కడుకున్నప్పుడు 7 రకాల సూత్రాలను పాటించాలని చెప్పారు. చేతులు కడిగే సమయంలో చేతి గోళ్ళు నందుల్లో ఎలాంటి మురికి లేకుండా ఉండేలా శుభ్రపరచుకోవాలని వివరించారు. ఇలా చేయడం వలన అంటురోగాలను దరిచేయకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చునన్నారు. ఆహారం తీసుకునే సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కొని, ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. అలాగే చేతులను శుభ్రంగా ఉంచేందుకు తరచూ కడుక్కోవాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి, విద్యార్థినులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా వేడి నీళ్ళు తాగుతూ ఉండాలని తెలిపారు.

చదువులో విద్యార్థినుల సామర్థ్యాన్ని పరిశీలించారు. వారితో మాట్లాడుతూ బాగా చదువుకుని భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. 10వ తరగతి విద్యార్థినిలు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న వైద్యులచేత, విద్యార్థినిలకు హిమోగ్లోబిన్ కౌంట్ పరీక్షలు చేయించిన రిపోర్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. అలాగే హెచ్.బి. కౌంట్ కు సంబంధించిన రికార్డ్స్ పరిశీలించారు. విద్యార్థినిలకు ఎప్పటికప్పుడు ఆరోగ్య తనిఖీలు చేపట్టాలని వైద్యులను కలెక్టర్ ఆదేశించారు.

సమగ్రశిక్ష పథక అధికారి డా. వేమలి స్వామినాయుడు మాట్లాడుతూ, విద్యార్థినులకు ఉన్నత భవిష్యత్ అందించే దిశగా, సమగ్రశిక్ష అన్ని అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. విద్యార్థినులకు ఆరోగ్య పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా, కెజిబివిలలో పని చేస్తున్న ఎఎన్ఎం దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యార్థినులు నిత్యం తమ చేతులు శుభ్రం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ జె. జయశ్రీ, కెజిబివి ప్రిన్సిపాల్ బి. జ్యోతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురంలో గంట స్తంభం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురంలో గంట స్తంభం నిర్మించుటకు యోచిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. పార్వతీపురం పట్టణంలో స్థల గుర్తింపుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శని వారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంట స్తంభం నిర్మాణానికి పట్టణ, జిల్లా ప్రజలు మంచి సూచనలు, సలహాలు అందించాలని దానితోపాటు మంచి నమూనాలు (డిజైన్) 10 రోజుల్లో ఇవ్వాలని కోరారు. త్వరలో స్థలం నిర్ణయించి మూడు, నాలుగు నెలల్లో పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. జిల్లా ఏర్పడి ఏడాది పూర్తి అయ్యే నాటికి సిద్ధం చేయాలని యోచిస్తున్నట్లు చెప్పారు.

నీటి వసతులను పరిరక్షించు కోవాలి : జిల్లాలో నీటి వసతుల రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. పార్వతీపురం పట్టణం, దాని చుట్టు ప్రక్కల ఉన్న నీటి వసతుల ప్రాదాన్యత మరింత ఎక్కువగా ఉందని ఆయన అన్నారు. పెద్ద నగరాలు, పట్టణాలు వరదల సమయంలో ముంపుకు గురి కావడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే గత రెండు వారాలుగా ప్రత్యేక బృందాలు సర్వే చేపట్టి పలు చెరువులు, బందలు గుర్తించడం జరిగిందని వివరించారు. భవిష్యత్తులో పార్వతీపురం పట్టణం వరదలకు గురి కాకుండా ఉండుటకు నీటి పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఉన్నత న్యాయస్థానం, ప్రభుత్వం చెరువుల పరిరక్షణపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని ఆయన చెప్పారు. బాల గొదబలో లెంకల చెరువు, పార్వతీపురంలో నెల్లి చెరువు, దేవుని బంద, సుందర నారాయణ పురంలో కోడువానిబంద, కొత్తవలసలో రాయిబంద లను గుర్తించామని అన్నారు. వీటిపై కొంత మేర నిర్మాణాలు ఉన్నట్లు గుర్తించామని, తదువరి నిర్మాణాలు చేపట్టకుండా రెవిన్యూ, పోలీస్ యంత్రాంగాలు నిఘా పెట్టాయని చెప్పారు. ఆక్రమణలకు ఎవరూ పాల్పడవద్దని, పట్టణ, భావితరాల భవిష్యత్తు దృష్ట్యా విశాల దృక్పథంతో ఆలోచించాలని ఆయన సూచించారు. ఆక్రమణదారులను గుర్తించామని వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. నీటి వనరులు భూగర్భ జలాల పెంపుకు, వరదల సమయంలో పట్టణానికి ఎటువంటి ప్రమాదం లేకుండా నీటిని నింపుకునే గొప్ప వనరుగా ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. జిల్లా హెడ్ క్వార్టర్ మరింత అభివృద్ధి చెందుతుందని అదే సమయంలో దాని రక్షణకు అందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపనిచ్చారు.

అహ్లాదంగా నీటి వనరులు : అన్ని విధాలా రక్షణ కవచంగా ఉపయోగపడే చెరువులను అహ్లాదంగా తయారు చేయుటకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. చెరువు గట్లపై వాకింగ్ ట్రాక్, విశ్రాంతి తీసుకొనుటకు బెంచీలు వంటివి ఏర్పాటు యోచన ఉందని ఆయన తెలిపారు.

వాషింగ్టన్‌లో అమెరికాలోని భారత రాయబారితో సమావేశమైన ఎంపీ జీవీఎల్ నరసింహారావు

వీసా, మరియు ఇతర ప్రజా సమస్యలపై చర్చ

అమెరికా పర్యటనలోనున్న, రాజ్యసభ ఎంపీ మరియు విదేశాంగ మంత్రిత్వ శాఖ కన్సల్టెటివ్ కమిటీ సభ్యుడు శ్రీ జి వి ఎల్ నరసింహ రావు గారు వ్యక్తిగత పర్యటనలో ఉన్నప్పటికీ వివిధ ప్రజా ప్రయోజన సమస్యలపై చర్చించేందుకు రాయబార కార్యాలయాన్ని సందర్శించి అమెరికాలోని భారత రాయబారి శ్రీ తరంజిత్ సింగ్ సంధును వాషింగ్టన్ లోని భారత రాయబార కార్యాలయంలో కలిశారు.

ఈ సమావేశంలో ఎంపీ జీవీఎల్ నరసింహారావు అమెరికా వెళ్లాలనుకునే వారి వీసా ఇంటర్వ్యూల కోసం రెండేళ్ల సుదీర్ఘ నిరీక్షణ కాలం వేచి చూడాల్సిన సమస్య పై ప్రధానంగా భారత రాయబారితో ప్రస్తావించారు.

యునైటెడ్ స్టేట్స్‌లోని ముప్పై లక్షల మంది బలమైన ప్రవాస భారతీయుల సహకారం అక్కడ ఎంత బలమైన ప్రభావాన్ని చూపుతోంది మరియు రెండు ప్రజాస్వామ్య దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో అది ఎలా తోడ్పడుతుంది అనే అంశాలపై భారత రాయబారి జివిఎల్ తో ప్రస్తావించారు.

వ్యూహాత్మక అంశాలతో పాటు, ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం ప్రకారం భారతీయ విశ్వవిద్యాలయాలు అగ్రశ్రేణి అమెరికన్ విశ్వవిద్యాలయాలతో విద్యా భాగస్వామ్యాన్ని ఏర్పరచుకోవడాన్ని కూడా ఇద్దరూ చర్చించారు. ఇది భారతీయ విశ్వవిద్యాలయాలు మరియు విద్యార్థులు తమ అకడమిక్ విభాగాలలో అత్యుత్తమ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల నుండి అవసరమైన నైపుణ్యాన్ని పొందేందుకు సహాయపడుతుంది అని ఇద్దరు అభిప్రాయపడ్డారు

ఇటువంటి వ్యక్తిగత మరియు స్వచ్ఛంద ప్రయత్నాల కారణంగా, MP GVL నరసింహారావు కోవిడ్ మహమ్మారి సమయంలోసైతం యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్ కింగ్‌డమ్, యూరప్ మరియు ఆసియాలోని అనేక దేశాలలో చిక్కుకుపోయిన వందలాది మంది విద్యార్థులకు మరియు ఇతరులకు భారతదేశానికి తిరిగి రావడానికి సహాయం చేయగలిగారని పలువురు ఎంపి జివిఎల్ ను అభినందించడం జరిగింది..

దీనిపై జివిఎల్ మాట్లాడుతూ భారతీయులకు ముఖ్యంగా తెలుగు వారికి అవసరమైనప్పుడు,మరియు తాను గమనించిన, తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పై తాను స్పందిస్తానని ఖచ్చితంగా తన వంతు సహాయం చేస్తానని తెలియచేశారు.

విశాఖ గర్జనకు పార్వతీపురం నుంచి భారీగా వచ్చిన ప్రజలు

పార్వతీపురం మన్యం, పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో 50 కు పైబడి వాహనాలతో పెద్ద యెత్తున విశాఖపట్నం చేరుకుంటున్న వాహనాలు. మన పరిపాలనా రాజధాని మన విశాఖ అని పెద్ద యెత్తున గళ్లించిన వైసీపీ శ్రేణులు అంతా కలిసి 50కి పైబడి వాహనాలతో ఎమ్మెల్యే అలజంగి జోగారావు వాహనాన్ని అనుసరిస్తూ ర్యాలీగా బయలుదేరి విశాఖ వెళ్ళడం జరుగుతుంది. పార్వతీపురం అర్బన్, రూరల్, సీతానగరం బలిజిపేట మండలాలు నుంచి తరలి వచ్చిన అంత మంది నాయకులను బొబ్బిలి గ్రోత్ సెంటర్ వద్ద కలుసుకున్న ఎమ్మెల్యే కార్యక్రమాన్ని మాట్లాడుతూ గత పాలక నిర్లక్ష్యం మూలంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో గల అన్ని జిల్లాలు వెనుకబాటు తనానికి గురి అయినాయి అని, అయితే మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మన ప్రాంతాన్ని అటు రాయలసీమ కోస్తాంధ్ర ప్రాంతాలు అన్నీ అభివృద్ధి చెందాలనే గొప్ప ఆలోచనతో మూడు రాజధానులు ఏర్పాటు చేసి రాష్ట్ర అంతా కూడా అభివృద్ధి బాటలో నడిపించాలి అని చూస్తే ప్రతిపక్ష టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు మాత్రం కేవలం 29 గ్రామాలలో గల తమ వర్గం ప్రజల కోసం, తమ టిడిపి నాయకుల రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం అమరావతినే కొనసాగించాలి అనే దురుద్ధేశ్యతో ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా అమరావతి రైతులు ముసుగులో ఉత్తరాంధ్రలో అలజడి సృష్టించేందుకు కుయుక్తులు పన్నుతున్నారని అయితే ఇవన్నీ గమనిస్తున్న రాష్ట్ర ప్రజానీకంతో పాటుగా ఉత్తరాంధ్ర ప్రజానీకం అంతా కూడా చంద్రబాబు కు తగిన బుద్ధి తప్పక చెపుతారు అని, వచ్చే ఎన్నికలలో ఉత్తరాంధ్రలో ఒక్క సీట్ కూడా టిడిపి కి ఇవ్వకుండా తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే తెలిపారు. ఉత్తరాంధ్ర పారిశ్రామికంగా, విద్యా, వైద్య, ఇతర రంగాలలో అభివృద్ధి చెందాలన్నా తప్పక విశాఖ పరిపాలనా రాజధానిగా ఏర్పాటు కావాలని ప్రజలు అంతా ముక్తకంఠంతో కోరుకుంటున్నారు అని అయితే మన గౌ, సీఎం వైఎస్ జగన్ గారి పాలనలో అతి త్వరలోనే విశాఖ పరిపాలన రాజధానిగా ఏర్పాటు కావడం తథ్యం అని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు నియోజకవర్గం పరిధిలో గల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద యెత్తున విశాఖ తరలి వెళ్ళడం జరుగుతుంది.

ఈనెల 17 నుండి 22 వరకు నూకాంబికా అమ్మవారి దర్శనం నిలిపివేత

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయం గర్భాలయం లో ఈ నెల 17 నుండి 22 వరకు ప్రధాన దర్శనం నిలిపివేయడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలిపారు. అమ్మవారి అంతరాలయంలో ఉత్సవమూర్తి దర్శనం యధావిధిగా ఉంటుందన్నారు. ప్రతిఏడాది దీపావళి అమావాస్య ముందు అమ్మవారికి రంగులు వేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. తిరిగి 23వ తేదీన అమ్మవారి మూలవిరాట్ పునర్ దర్శనం భక్తులకు ఉంటుందని ఆయన తెలిపారు.

చేతుల పరిశుభ్రత దినోత్సవం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): " సబ్బుతో చేతుల పరిశుభ్రత - ఆరోగ్యానికి ఉన్నత భద్రత". " ""మన ఆరోగ్యం - మన చేతుల్లో". వంటి నినాదాలతో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే నిర్వహించామని ఒకటవ వార్డు జి వి ఎం సి ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రెడ్డి పల్లి అప్పలరాజు తెలియజేశారు. 80 శాతం అంటు రోగాలు రావడానికి కారణం చేతులు పరిశుభ్రం గా లేకపోవడం వలనే వివరించారు. ఆటలాడిన తర్వాత ,మల విసర్జన తర్వాత చేతులు శుభ్రపరచు కోవాలని చెప్పారు.చిన్న పిల్లల్లో అనేక రకాల రోగాలకు కారణం చేతులు అపరిశుభ్రతే యని విద్యార్థులకు ,వారి తల్లదండ్రులకు తెలియజేశారు.

ప్రపంచ విద్యార్థుల దినోత్సవం : ఏ.పి జే.అబ్దుల్ కలామ్ జయంతి సందర్భముగా ప్రపంచ విద్యార్థుల దినోత్సవం నిర్వహించామని ఒకటవ వార్డు , జి వి ఎం సి ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రెడ్డి పల్లి అప్పలరాజు చెప్పారు. భారత రాష్ట్రపతి గా ,శాస్త్రవేత్త గా ,క్షిపణి పితామహుడు గా పేర్గాంచిన అబ్దుల్ కలాం గారు అతి పేద స్థాయి నుండి ఉన్నత స్థాయి కి ఎలా ఎదిగారో ఒక విద్యార్థి చే ఏక పాత్రాభినయం చేయించారు . విద్యా ర్థులకు ఆయన ఒక స్ఫూర్తి అని, ఆదర్శం గా నిలవడం వల్ల ఆయన జయంతి రోజును పురస్కరించుకుని ప్రపంచ విద్యార్థుల దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ మానసా దేవి గారు, ఉపాధ్యాయులు నరహరి శెట్టి రమేష్ , బుగత మల్లిక,పిన్నింటి టి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

17 నుండి 42వ జాతీయ జూనియర్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ కు ఎంపిక పోటీలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): 42వ జాతీయ జూనియర్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు ఈ నెల 17 నుండి 19 వ తేదీ వరకు పార్వతీపురంలో జరుగుతుందని జిల్లా క్రీడల చీఫ్ కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీల నిర్వహణపై జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో శని వారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో క్రీడల చీఫ్ కోచ్ మాట్లాడారు. జిల్లాలో మొదటి సారిగా రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ జూనియర్ బాలురు, బాలికలు, ఇండియన్ రౌండ్, రికర్వ్ , కాంపౌండ్ పోటీలకు ఎంపికను పార్వతీపురంలో చేపట్టడం జరుగుతుందని ఆయన వివరించారు. అక్టోబర్ 17 నుండి 19 వరకు పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా ఆర్చరీ అసోసియేషన్, చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీ సంయుక్తంగా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారని అన్నారు. ఇందులో ఎంపిక అయిన వారు నవంబర్ 3 నుండి 12 వరకు గోవాలో ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించే జాతీయ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఎఎఇ నిబంధనల మేరకు ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. జిల్లాల నుండి ప్రతి ఈవెంట్ లో 6గురు బాలురు, 6గురు బాలికలు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు.

17న ఇండియన్ రౌండ్, 18న రికర్వ్,19న కాంపౌండ్ పోటీలకు ఉదయం 8 నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎంపిక జరుగుతుందని ఆయన వివరించారు.

ఈ ఎంపిక పోటీలను 17వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, శాసన సభ్యులు అలజంగి జోగారావు ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్ర ఆర్చరీ సంఘం కార్యదర్శి చెరుకురు సత్యనారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఆర్చరీ సంఘం అధ్యక్షులు డి.టి.గాంధీ, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.రామకృష్ణ, ఎం. మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి 10 మంది భారతీయులలో ఒకరు క్యాన్సర్ బాధితులు

న్యూఢిల్లీ: అత్యంత ప్రమాదకరమైన వ్యాధి.. క్యాన్సర్. ప్రపంచవ్యాప్తంగానే కాకుండా మనదేశంలోనూ క్యాన్సర్ బారినపడి మరణించేవారి సంఖ్య అత్యధికమే. మహిళలు పురుషులు పిల్లలు అనే తేడా లేకుండా క్యాన్సర్ అందరినీ కబళిస్తోంది. వైద్య శాస్త్రం ఎంతగా అభివృద్ధి చెందినా క్యాన్సర్ నుంచి మనిషిని కాపాడలేకపోతోంది. మరి దీని నుంచి రక్షణ ఎలా అంటే.. ప్రజలే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ప్రారంభంలోనే దీని లక్షణాలను గుర్తిస్తే సులువుగా క్యాన్సర్లు అధిగమించొచ్చు అంటున్నారు. ఒక వ్యక్తి క్యాన్సర్ బారినపడ్డాడని కొన్ని ప్రారంభ సంకేతాలు ద్వారా తెలుసుకోవచ్చని వివరిస్తున్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం... ప్రతి 10 మంది భారతీయులలో ఒకరు క్యాన్సర్ బారినపడుతున్నారు. అలాగే ప్రతి 15 మంది భారతీయుల్లో ఒకరు క్యాన్సర్తో కన్నుమూస్తున్నారు. నేషనల్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నివేదిక ప్రకారం.. 2021లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 20.1 మిలియన్ కొత్త క్యాన్సర్ కేసులు వెలుగు చూశాయి. అదేవిధంగా 10.5 మిలియన్ మంది క్యాన్సర్ తో మృతి చెందారు. ఈ క్యాన్సర్ కేసుల సంఖ్య 2040 నాటికి 29.5 మిలియన్లకు చేరుతుందని అంచనా. అలాగే క్యాన్సర్ సంబంధిత మరణాల సంఖ్య 16.4 మిలియన్లకు పెరుగుతుందని వైద్య నిపుణుల అంచనాగా ఉంది.

ఇతర క్యాన్సర్ రకాలు ఉన్నప్పటికీ.. మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ పురుషుల్లో ప్రోస్టేట్ క్యాన్సర్లు అధికం. వీటితోనే ఎక్కువ మంది మరణిస్తున్నారు. తమకు క్యాన్సర్ రాకూడదని



గర్భాశయాలు రొమ్ములు తొలగించుకునేవారి సంఖ్య అధికంగానే ఉంది. కాగా క్యాన్సర్ ఆరంభ లక్షణాలను ఎలా తెలుసుకోవాలంటే చర్మం అసాధారణంగా అధికంగా పెరుగుతుండటం పుట్టు మచ్చల ఆకృతి మారడం లేదా పెరగడం కొత్తగా పుట్టు మచ్చలు ఏర్పడటం రొమ్ములు లేదా చంకలలో గడ్డలు చర్మ సంబంధిత వ్యాధులు దురద వంటివాటి ద్వారా అనుమానించవచ్చని వైద్యులు చెబుతున్నారు.

అదేవిధంగా దీర్ఘకాలంగా ఎడతెరిపి లేని దగ్గు ఉంటే అది ఊపిరితిత్తుల క్యాన్సర్కు కారణం కావచ్చని చెబుతున్నారు. అలాగే ఆకలి తగ్గిపోవడం ఉన్నట్టుండి బరువు తగ్గిపోవడం శ్వాస ఆడకపోవడం తడిగర లక్షణాలు కనిపిస్తున్నా క్యాన్సర్ గా అనుమానించవచ్చని అంటున్నారు. ముక్కులో దురద ఉంటే అది బ్రెయిన్ క్యాన్సర్కు, జననేంద్రియాల వద్ద ఏవరీతమైన దురద మలంలో రక్తం పడటం వంటివి ఉంటే ప్రేగు క్యాన్సర్కు దారి తీయొచ్చని చెబుతున్నారు.

ఇక మూత్ర విసర్జన సమయంలో రక్తస్రావం అధిక రక్త పోటు కిడ్నీలో నొప్పి దీర్ఘకాలిక బలహీనత... కిడ్నీ క్యాన్సర్ లక్షణాలు.మాంసం పట్ల విరక్తి తక్కువే తిన్నప్పటికీ కడుపు నిండిపోయినట్టు ఉండటం రక్తహీనత కడుపులో అసంకర్షత కదలికలు... కడుపు క్యాన్సర్ లక్షణాలు.దీర్ఘకాలంగా గొంతు నొప్పి శ్వాస తీసుకోవడంలో వదలడంలో ఇబ్బంది గొంతులో గడ్డలా అనిపించడం రక్తంతో కూడిన దగ్గు నోటి దుర్వాసన వంటి లక్షణాలు ఉంటే అది స్వరపేటిక క్యాన్సర్ కావడానికి ఆస్కారం ఉంటుందని చెబుతున్నారు.అయితే ఈ లక్షణాలు పూర్తిగా ఆయా క్యాన్సర్లకు మాత్రమే సంబంధినవి అనుకోవడానికి వీల్లేదు. ఇతర శారీరక భాగాలతో పల్ల తలెత్తే సాధారణ సమస్యలు కూడా అయిఉండొచ్చని వైద్యులు చెబుతున్నారు. అయితే ప్రజలు ప్రారంభంలో ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడే ఎంత అప్రమత్తంగా ఉంటే అంత మంచిదంటున్నారు.

అరంభంలోనే సరైన వైద్య పరీక్షలు చేయించుకుంటే క్యాన్సర్ బారి నుంచి బయటపడొచ్చని సూచిస్తున్నారు.ఈ పైన పేర్కొన్న లక్షణాలు ఏమైనా కనిపిస్తే వాటిని అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు. అయితే 90 శాతం మంది ప్రజలు క్యాన్సర్ ప్రారంభ సంకేతాలను విస్మరిస్తున్నారని అంటున్నారు. క్యాన్సర్ బాగా ముదిరిపోయిన దశలో అడ్వాన్స్డ్ స్టేజ్లో వైద్యులను సంప్రదిస్తుండటంతో వారిని కాపాడటం కష్టమవుతోందని చెబుతున్నారు.

దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ
www.scr.indianrailways.gov.in నందలి వెబ్సైట్ లో మరియు సికింద్రాబాద్ డివిజన్ నోటీసుబోర్డులో కూడా అందుబాటులో ఉంచబడింది.
ప్రధాన రైల్వే కార్యాలయం, సికింద్రాబాద్
టెండర్ నెం.ఎస్ఎస్/158/2022/సివి.
తేదీ: 13.10.2022
భారత రాష్ట్రపతి తరుపున లారుజ సంతకం చేయబడ్డ కింద పేర్కొన్న పనుల కొరకు తేదీ: 08.11.2022 గం. 14.00 ల లోపు ఈ-టెండర్లు ఆహ్వానించడమైనది.
1. ఈ-టెండరు నెం: 158 ఎస్ ఎస్ 22 సివి, పని పేరు : ఎస్ఎస్ డివిజన్ : (ఎర్రిబ్రూటిస్ జంక్షన్, జడ్చర్ల డివిజన్పరిధిలో) కాపర్ డిస్పోజ్మెంట్, ఖమ్మం జిల్లా (తెలంగాణా) వారు కోరిన ప్రకారం) ఎస్ఎస్ ఎర్రబెల్లి మండి పాలెరు పిన్ కోడ్ నెంబర్ ఎన్కౌంటర్ 145కు సంబంధించి ప్రతిపాదిత కెమికల్ క్లాసింగ్ నిర్మాణము. టెండరింగ్ ట్రాక్ డైవర్స్ బర్స్ పాదచారుల మరియు 3x12.200మం స్పాన్ గల ఎంఎస్ సెమి సెమి నిర్మాణము. అనర్హతలు:- 1.కెటిడిఇ-జెటిఎస్ సెక్షన్ : దోర్నుకల్- గార్ల స్టేషన్ నడుమ ఎంఎస్ సెమి సెమి ఆర్చ్ 3x12.20మం వలె వంతెన నెం. 629 (ఎ) పాదచారుల కి.మీ. 489/24-26 వద్ద ప్రతిపాదిత కెమికల్ క్లాసింగ్ నిర్మాణము. ఎస్ఎల్యూ-2 : దేశికి- ఎంయుటిఆర్ సెక్షన్: దోర్నుకల్- పాపారావు స్టేషన్ నడుమ ఎంఎస్ సెమి ఆర్చ్ 3x12.20మం వలె (రాళ్ళు) వంతెన నెం. 3లంద (ఎ) పాదచారుల కి.మీ. 2/3-4 వద్ద టెంపరరీ ట్రాక్ డైవర్స్ బర్స్ పాదచారుల ప్రతిపాదిత కెమికల్ క్లాసింగ్ నిర్మాణము. అంచనా, టెండరు విలువ (రూ): 37,99,40,632.00 ధరావరుతు (రూ): 20,49,800/- పూర్తి చేయు కాలము నెలలలో:- 14. నిర్వహణ కాలము నెలలలో :- 36
1. టెండరుదారులు ఈ-టెండరింగ్ వ్యూహం మార్గం వాణిజ్యపరిమితి మరియు మార్గదర్శకాల ఆధ్వర్యం పరిగణించబడుతుంది.
2. కాంట్రాక్టర్ టెండరుదారులందరూ తమ ధరావత్తులను ఆన్లైన్ చెల్లింపు ద్వారా మాత్రమే చేయవలసిందిగా తెలియజేయబడ్డారు.
3. ఎటువంటి కారణము చూపకుండా ఈ టెండరును రద్దు చేయు అధికారమును ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీరు కలిగి యున్నారు.
4. కాంట్రాక్టులందరూ టెండరులందరూ జనరల్ టెండర్ నంబర్ నుండి ఎలాంటి టెండరులతో బాటుగా మరియు సమర్పించగలరు యున్నారు.
ఎస్ఎస్.డివిఇఎన్/కోచ్-ఆర్డ్
సికింద్రాబాద్
A1213
మరిన్ని వివరములు/వివరాలు/ మరియు టెండరు డాక్యుమెంట్లు హెల్ప్ డెస్క్ నెంబర్ వెబ్సైట్ "http://www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in
ను సందర్శించండి.

రోడ్ల నిర్మాణాలకు రూ. 100 కోట్ల నిధులు

పాడేరు, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు జిల్లాలో రోడ్లు, కల్వర్టులు నిర్మాణానికి రూ.100 కోట్లు నిధులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి కార్యదర్శి సాల్మన్ రాజ్ అరోఖ్య రాజ్ అన్నారు. శనివారం అల్లూరి, మన్యం జిల్లాల కలెక్టర్ లతో అమరావతి నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాలకు, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి అవసరమైన రోడ్లు, కల్వర్టులు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 992 డోలి మోతల గ్రామాలు ఉన్నాయని చెప్పారు. రానున్న మూడేళ్లలో రూ.735 కోట్లతో మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మించడానికి ప్రణాళికలు తయారు చేయడం జరిగిందన్నారు. ఆర్ సి పి ఎల్ డబ్ల్యూ కింద రూ.39 కోట్లతో రహదారుల నిర్మాణాలు జరుగుతున్నాయని మరో మూడు నెల్లల్లో పూర్తి చేస్తామని అన్నారు. ఆర్ సిపిఎల్ డబ్ల్యుఇఎ కింద రు.55 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. వీటిలో రూ 21.39 కోట్లతో 24.59 కిలోమీటర్ల రోడ్లు, రూ 34.29 కోట్లతో 11 బ్రిడ్జ్ లు నిర్మిస్తామని చెప్పారు. రైతులకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టామన్నారు.

ఈ సమావేశంలో డి ఈ ఓ డాక్టర్ పి. రమేష్ , గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ. కొండలరావు ఈ. ఈ డి వి ఆర్ ఎం రాజు, కె.వేణుగోపాల్, పంచాయతీరాజ్ ఈ కే లావణ్య కుమార్ ఇతరులు పాల్గొన్నారు.

అత్యంత గౌరవనీయులు షేక్ నహాయన్ మబారక్ అల్ నహాయన్ అంతర్జాతీయ లీగ్ టీ20 ట్రోఫీను ఆవిష్కరించారు

ఇండియా, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ లీగ్ టీ20 ఈ రోజున, 2023 జనవరి 13 నుండి ఫిబ్రవరి 12 వరకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో జరుగబోతున్నటువంటి భవిష్య లీగ్ యొక్క ప్రారంభ కార్యక్రమం కోసం ఆపేక్షిత ట్రోఫీని ఆవిష్కరణ చేయడం జరిగింది. సహనం మరియు సహజీవన శాఖామాత్యులు, మరియు ఎమిరేట్స్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ అత్యంత గౌరవనీయులు షేక్ నహాయన్ మబారక్ అల్ నహాయన్ గారు, యుఎఇ యొక్క ఘనమైన వారసత్వము మరియు సంస్కృతిని గౌరవించేలా విశిష్టంగా రూపొందించబడిన రజత ట్రోఫీని నేడు ఆవిష్కరించారు.

ట్రోఫీ మరియు ఎంతగానో ఎదురు చూస్తున్న టోర్నమెంటు గురించి మాట్లాడుతూ, జి ఎంటర్టెయిన్మెంట్ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ ప్రెసిడెంట్-బిజినెస్, రాహుల్ జోహ్రీ ఇలా అన్నారు, "అత్యంత గౌరవనీయులు షేక్ నహాయన్ మబారక్ అల్ నహాయన్ గారిచే అన్ని జట్ల స్వంతదారులు మరియు క్రికెట్ ప్రముఖుల సమక్షములో ఐఎల్ టీ20 ట్రోఫీ ఆవిష్కరింపబడటం అనేది, ఎమిరేట్స్ క్రికెట్ బోర్డుతో కలిసి మేము చేస్తున్న ప్రయాణములో ఒక చిరస్మరణీయ మైలురాయి కాగలదు. ఈ విలక్షణమైన ట్రోఫీ లీగ్ యొక్క అసమానమైన స్థాయి మరియు ఆకాంక్షకు ప్రతిరూపముగా ఉంది. ఐఎల్ టీ20 అనేది జి యొక్క క్రీడా ప్రసారాల పునఃప్రవేశానికి ఆపేక్షిత వాహనంగా ఉండడం పట్ల మేము గౌరవించబడ్డాము మరియు ఎంతగానో ఆనందిస్తున్నాము.

జనాభాను నియంత్రించడానికి మణిపూర్ ప్రభుత్వం సంచలన నిర్ణయం

మణిపూర్: మనదేశం ఇప్పటికే జనాభా సంఖ్యలో ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది. 2030 నాటికి చైనాను అధిగమించి భారత్ ప్రపంచంలోనే తొలి స్థానంలో నిలుస్తుందని ఇప్పటికే పలు నివేదికలు చెబుతున్నాయి. పెరుగుతున్న జనాభాను నియంత్రించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే అనేక చర్యలు తీసుకుంటున్నాయి. అధిక జనాభా పెరుగుదలతో తలెత్తే ఇబ్బందులను వివరిస్తున్నాయి. అయితే జనాభా నియంత్రణలో ప్రభుత్వ చర్యలేవీ తప్పనిసరి కాకపోవడంతో ప్రజలు కూడా వీటిని లైట్ తీసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఒక కుటుంబంలో నలుగురి కంటే ఎక్కువ సంతానం ఉంటే ప్రభుత్వ ప్రయోజనాలు నిలిపేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ నేతృత్వంలో జరిగిన మంత్రి మండలి సమావేశం పాకింగ్ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా ఈ సమావేశంలోనే మణిపూర్ రాష్ట్ర జనాభా కమిషన్ ఏర్పాటుకు ఆర్డినెన్స్ కూడా తీసుకురావడం గమనార్హం.మణిపూర్ జనాభా కమిషన్ అమల్లోకి వస్తే.. ఒక జంటకు నలుగురు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే ఆ కుటుంబంలోని ఏ ఒక్క సభ్యుడికీ ప్రభుత్వ ప్రయోజనాలు అందవు.కాగా 2011 జనాభా లెక్కల ప్రకారం.. మణిపూర్ రాష్ట్ర జనాభా 28.56 లక్షలు. మరోవైపు మణిపూర్.. బంగ్లాదేశ్ మయన్మార్ వంటి దేశాలకు సరిహద్దు రాష్ట్రం కావడంతో బయట వ్యక్తుల చొరబాట్లు ఎక్కువయ్యాయి.ఇటీవల ఈ వ్యవహారంపై బీజేపీ ఎమ్మెల్యే ఖుముక్చమ్ జోయ్కిసాన్ శాసన సభలో తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా మణిపూర్ జనాభా గణాంకాలను సభకు వివరించారు. మణిపూర్లో 1971-2001 మధ్య జనాభా వృద్ధి 153.3 శాతం ఉండగా.. 2001-2011లో అది 250 శాతమని తెలిపారు. ఈ నేపథ్యంలో జనాభా నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరముందన్నారు. కాగా బీజేపీ అధికారంలో ఉన్న అసోం రాష్ట్రం కూడా ఇదే తరహా ఆదేశాలు జారీ చేసింది. 2021న లేదా ఆ తర్వాత ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మంది భాగస్వాములు ద్వారా ఇద్దరు కంటే ఎక్కువ మంది సంతానం కలిగి ఉంటే.. ప్రభుత్వ ఉద్యోగం పొందేందుకు కుదరదని అసోం ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు అసోం బాటలోనే మణిపూర్ ప్రభుత్వం ప్రభుత్వ ప్రయోజనాలను అడ్డుగా పెట్టి జనాభా నియంత్రణకు చర్యలు తీసుకుంటోంది.

చేతులను శుభ్రం చేద్దాం... వ్యాధులను పారద్రోలుదాం.

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): చేతులను తరచూ శుభ్రం చేసి వ్యాధులను పారద్రోలుదామని యునిసెఫ్ సౌజన్యంతో నీడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఏ. వేణుగోపాల్ రావు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ చేతులు పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా మున్సిపాలిటీ లో మెప్మా ఆధ్వర్యంలో జగనన్న స్వచ్ఛ సంభల్పం, ఎల్ ఎస్ బి షాప్స్ శనివారం టి ఆర్ యం బాలికొన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ది శోభరాణి అధ్యక్షతన అంతర్జాతీయ చేతులు పరిశుభ్రత దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.చేతులు శుభ్రం చేసుకునే ప్రపంచ దినోత్సవాన్ని జిల్లా ఆసుపత్రిలో శని వారం జరిగింది. ఈ కార్యక్రమంలో నీడ్ సంస్థ డైరెక్టర్ వేణుగోపాల్ రావు మాట్లాడుతూ చేతులు శుభ్రం చేసుకోవడం అవసరం అన్నారు. క్రిములు, కీటకాలు చేతులకు అంటుకుంటాయని, చేతులు శుభ్రం చేయకుండా ఆహారం తీసుకోవడం వలన క్రిములు, కీటకాలు కడుపులోకి వెళ్ళి రోగాలకు కారణం అవుతుందని అన్నారు. కరోనా సమయంలో చేతుల శుభ్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగిందని, దానిని కొనసాగించాలని కోరారు. చేతులు శుభ్రం చేయకపోవడం వలన కలిగే ఆరోగ్య సమస్యలపై అవగాహన పొందాలని ఆయన పేర్కొన్నారు.ఈ వారోత్సవాలు ఈ 15 తేదీ నుంచి 20 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో యునిసెఫ్ ఫీలిసిసిటర్ బి లక్ష్మి, మెప్మా సి యం యం విజయ కుమార్, మునిసిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్, సి బి ఓ ఎస్ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 28న ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ టెంపరరీ కాంపస్‌ను ప్రారంభించనున్న నిర్మలా సీతారామన్



కాకినాడ, (విశాఖ సమాచారమ్): దక్షిణ భారతదేశంలోనే మణిమకుటంలా నిలువనున్న ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ టెంపరరీ కాంపస్ ను ఈ నెల 28వ తేదీన కాకినాడ జెఎన్టియూ ప్రాంగణంలో కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ అఫైర్స్ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభిస్తారని కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీత తెలియజేశారు.

శనివారం ఉదయం స్థానిక జెఎన్టియూ లోని ఐ.ఐ.ఎఫ్.టి తాత్కాలిక ప్రాంగణ సమావేశ హాలులో కాకినాడ ఎంపి వంగా గీత, జిల్లా కలెక్టర్ డా.కృతికాశుక్లా, ఐ.ఐ.ఎఫ్.టి., జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ అఫైర్స్ మంత్రి నిర్మలా సీతారామన్ కాకినాడలో జరుపనున్న పర్యటనకు చేపట్టవలసిన ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపి వంగా గీత మాట్లాడుతూ దేశ రాజధాని న్యూఢిల్లీ, కలకత్తా ల తదుపరి ప్రతిష్టాత్మకమైన ఐ.ఐ.ఎఫ్.టి మూడవ కాంపస్ దక్షిణ భారత దేశంలో కాకినాడలో ఏర్పాటు కావడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఇందుకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన కృషికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆమె చేతుల మీదుగానే ఈ నెల 28వ తేదీన ఈ సంస్థ ప్రారంభం కావడం ఎంతో సంతోషదాయకమన్నారు. జెఎన్టియూ ప్రాంగణంలో 3వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో జి ప్లస్ టూ భవనంలో అన్ని వసతులతో ఈ టెంపరరీ కాంపస్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బిజినెస్ మేనేజ్ మెంట్ కోర్స్ ను ఈ సంవత్సరం నుండి ఈ కాంపస్ లో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. తాత్కాలిక వసతి కల్పించిన జెఎన్టియూ వైస్ ఛాన్సలర్ కు ఎంపి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐ.ఐ.ఎఫ్.టి శాశ్వత కాంపస్ నిర్మాణానికి కాకినాడ ఎస్ఈజడ్ లో 25 ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం చొప్పున నిధులు కల్పించి త్వరలోనే శాశ్వత వసతులు అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా మాట్లాడుతూ కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 27, 28 తేదీలలో జిల్లాలో పర్యటిస్తారని తెలిపారు. మంత్రి 27 తేదీ రాత్రి జిల్లాకు చేరుకుని, 28వ తేదీ ఉదయం 9-30 గంటలకు కాకినాడలో ఐ.ఐ.ఎఫ్.టి కాంపస్ ను ప్రారంభిస్తారని, అనంతరం జెఎన్టియూ ఆడిటోరియంలో 500 మంది విద్యార్థులతో ఇంటర్ యాక్షన్ లో పాల్గొంటారన్నారు. తదుపరి హై-టీ లేదా లంచ్ కార్యక్రమం ఉంటుందని, అలాగే స్మార్ట్ సిటీ హాలులో మహిళా పారిశ్రామిక వేత్తలతో ఇంటర్ యాక్షన్ కార్యక్రమం ఉండవచ్చనన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు వివిధ శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర మంత్రితో పాటు పలువురు జిల్లా మంత్రులు, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమాల్లో పాల్గొననున్నారని, ప్రొటొకాల్ ప్రకారం అందరికీ తగు మర్యాదలు పాటించాలని తెలిపారు. సదరు తేదీలలో వర్ష సూచన దృష్ట్యా మంత్రులు పర్యటించే జెఎన్టియూ ప్రాంగణంలు నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని, అంతరాయం లేని విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పోలీస్ శాఖ వివిఐపి సెక్యూరిటీ, కాన్వాయ్ ఏర్పాట్లు, రవాణా శాఖ వాహనాల ఏర్పాటు, వైద్య ఆరోగ్య శాఖ అంబులెన్స్, ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని శాఖలు సమన్వయంతో కేంద్ర మంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు సమగ్రమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్, కేంద్రమంత్రి పిఆర్ఓ ఏ.మోహనరావు, జెఎన్టియూ వైస్ ఛాన్సలర్ డా.జివిఆర్ ప్రసాదరాజు, ఐ.ఐ.ఎఫ్.టి సెంటర్ హెడ్ ప్రొ.వి.రవీంద్రసారథి, ఓఎస్డి టి.బాబూరావు నాయుడు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇంక్యుయ, అడిషనల్ ఎస్పి పి.శ్రీనివాస్, డిఆర్ఓ కె.శ్రీధరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గెడ్డలు, భూగర్భ నాళాలు పొంగకుండా చర్యలు తీసుకోండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వర్షాల ప్రభావం వలన గెడ్డలు, భూగర్భ నాళాలు పొంగకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని జివిఎంసి కమిషనర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించామని తెలిపారు. నగరంలో భారీ నుండి అతిభారీగా వర్షాలు పడుతున్నాయని, లోతట్టు, కొండవాలు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, గెడ్డలు, భూగర్భ డ్రైనేజ్ నాళాలు పొంగకుండా చర్యలు తీసుకోవాలని నాలాలలోని అడ్డంకులను తొలగించాలని, వరదనీరు సాఫీగా పోయే మార్గం చూడాలని అదేశించారు. పల్లపు ప్రాంతాలు ముంపుకు గురికాకుండా ఆ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించి ప్రమాదాలు సంబవిస్తే వెంటనే అధికారులకు తెలిపేవిధంగా ఆయా ప్రాంతాలలో కార్యదర్శులకు ఆదేశించాలన్నారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా వుండాలని అదేశించారు.

ఇ క్రాప్ లో నమోదు కావాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రైతులు ఇ క్రాప్ లో నమోదు కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కోరారు. వీరఘట్టం మండలం పండవ గ్రామంలో ఇ క్రాప్ నమోదును శని వారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇ క్రాప్ నమోదు వలన రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా అందే వివిధ రైతు పథకాలు, పన్నులలో కలిగే నష్టాలకు పరిహారం చెల్లింపు వంటి అంశాలు ఇ క్రాప్ నమోదు కావడం వలన మాత్రమే లభిస్తుందని వివరించారు. ఏ పంటను ఎంత విస్తీర్ణంలో పండిస్తున్నారో ఇందులో తెలుస్తుందని తద్వారా ప్రయోజనాలు అందుతాయని చెప్పారు. ఇ క్రాప్ నమోదులో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులను అదేశించారు. సాంకేతిక సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. వెబ్ లాండ్ లో సవరణలు చేసే అవకాశం లేనందున కొన్నిసార్లు ఇబ్బందులు వస్తున్నాయని సచివాలయం సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె. హేమలత, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, తహశీల్దార్ జె.మాధవిలత, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ కే. మన్మథ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి కాకినాడలో పేల్లప్రాంతాలు జలమయం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ జిల్లాలో నిన్న రాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి కాకినాడ నగరంలోనే, అలాగే గ్రామీణంలోనూ గల పల్ల ప్రాంతాలు వర్షపు నీటితో నిండి, రాకపోకలకు ప్రజలు ఇబ్బందులకు గురైనారు. అలాగే కాకినాడ మెయిన్ రోడ్డు, సినిమా రోడ్డు మున్సిపల్ ఆఫీస్ సెంటర్ సంత రోడ్డు కూడలిలో భారీగా నీరు నిలిచి పోవడం వలన రాకపోకలకు ప్రజలు ఇబ్బందులకు గురి అయినారు. ప్రధాన రహదారుల్లో నిలిచిన నీరు వెంట వెంటనేపోయే దారి లేక నిలిచి పోవడం వలన రహదారులు త్వరగా చిద్రం అయిపోవడం జరుగుతోందని పలువురు అభిప్రాయపడ్డారు. అలాగే కాకినాడలోని సొంబమూర్తి నగర్ రెవెన్యూ కాలనీ, ప్రతాప్ నగర్, సురేష్ నగర్ ప్రాంతాలలో నీరు నిలిచి ఇళ్లలోకి కూడా వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

కాకినాడ జీజీహెచ్‌లో నాణ్యమైన సేవలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడంలో కీలకంగా నిలుస్తున్న కాకినాడ జీజీహెచ్ సమగ్ర అభివృద్ధికి, అన్ని వైద్య విభాగాల ద్వారా నాణ్యమైన సేవలు అందించేందుకు కృషిచేస్తున్నట్లు కాకినాడ ఎంపీ వంగా గీత పేర్కొన్నారు. శనివారం కాకినాడ జీజీహెచ్ పీడియాట్రిక్ సమావేశ మందిరంలో కలెక్టర్ డా. కృతికా శుక్లా అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ (హెచ్‌డీఎస్) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ వంగా గీత మాట్లాడుతూ రూ. 1.20 కోట్ల ఎంపీ ల్యాడ్స్ నిధులతో నూతన క్యాథ్ ల్యాబ్ నిర్మాణ పనులు నవంబర్ మొదటి వారంలో ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతి వైద్య విభాగం పరిధిలో చేయాల్సిన పనులకు సంబంధించి విభాగాధిపతులు ప్రతిపాదనలు రూపొందించి, అందించాలని ఎంపీ సూచించారు. ఆసుపత్రికి కీలకమైన ల్యాబ్ పరికరాలను అవసరం మేరకు సమకూర్చనున్నట్లు వివరించారు. కార్డియాలజస్టు నియామకానికి, ఎమ్మారై మెషీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. గైనకాలజి విభాగానికి ఆధునిక పరిజ్ఞానంతో పనిచేసే ఆపరేషన్ థియేటర్ టేబుల్‌ను ఎంపీ ల్యాడ్స్ నిధులతో సమకూర్చనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో మహిళలు, చిన్నారులకు సంబంధించిన వైద్య సేవలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు వెల్లడించారు. ఆసుపత్రికి వస్తున్న పేదవారికి ఉపయోగపడేలా క్లాత్ కలెక్షన్ పాయింట్‌ను ఆసుపత్రిలో ఏర్పాటుచేయాలని అధికారులకు ఎంపీ వంగా గీత సూచించారు.

రూ. 55 లక్షలతో మరమ్మతులు: కలెక్టర్ డా. కృతికా శుక్లా

కాకినాడ జీజీహెచ్‌లోని వివిధ వార్డులు, ఓపీల్లో పెద్ద ఎత్తున మరమ్మతులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పత్యేకంగా రూ. 55 లక్షలు మంజూరు చేసిందని.. టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, జీజీహెచ్.. ఇలా ప్రతి ఆసుపత్రిలోనూ పూర్తిస్థాయిలో ఖాళీల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు ఇచ్చిందని.. ఇందులో భాగంగా మంజూరైయున్న పోస్టుల్లో 100 శాతం భర్తీకి నియామక ప్రక్రియ పూర్తిచేసినట్లు డా. కృతికా శుక్లా తెలిపారు. జీజీహెచ్‌లో కార్డియాలజస్టు నియామక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఏ ఆసుపత్రిలో ఖాళీ ఉన్నా తక్షణమే భర్తీ చేసేందుకు వీలుగా ప్రత్యేక యాప్ ఆధారిత విధానం నవంబర్ మొదటి వారం నుంచి అమల్లోకి వస్తుందన్నారు. మరమ్మతులు లేదా కొత్త పరికరాల కొనుగోలుకు సంబంధించిన ప్రతిపాదనలు వివిధ విభాగాల అధిపతులు సమర్పించాలని సూచించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) సహకారంతో వారంలో ఒక రోజు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి.. ఆసుపత్రిలో లేని స్పెషలిస్టు వైద్య సేవలను రోగులకు ఉచితంగా అందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జనరల్ మెడిసిన్, డెంటల్, ఈఎన్‌టీ, గైనకాలజి, ఆంకాలజీ తదితర విభాగాలకు అవసరమైన వైద్య పరికరాలను రూ. 2.40 లక్షల హెచ్‌డీఎస్ నిధులతో కొనుగోలు చేసేందుకు సమావేశంలో అనుమతిచ్చినట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ఆసుపత్రి సమగ్ర అభివృద్ధికి నిబద్ధతతో పనిచేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. డి.హేమలతా దేవి, హెచ్‌డీఎస్ సభ్యులు డా. ప్రభావతి, బొడ్డు వెంకటరమణమూర్తి, డా. డీఎస్‌పీఎల్ నరసింహం, కె.సీతారామరాజు, డా. విష్ణువర్ధినీటీ ఐఎంఎ జిల్లా అధ్యక్షులు డా. మోకా పవన్‌కుమార్, ఆర్‌ఎంవో డా. అనిత, సోషల్ వర్కర్ గేదెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ గర్జన సక్సెస్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ గర్జనకు ప్రజానీకం జోరున కురుస్తున్న వర్షాన్ని కూడా లెక్కచేయకుండా విచ్చేసారని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం వైఎస్సార్ సీపి ఆధ్వర్యంలో ఎల్‌జపి బిల్డింగ్ వద్ద అంబేద్కర్ విగ్రహం నుండి బీచ్ రోడ్డు లో ఉన్న వై ఎస్ ఆర్ విగ్రహం వరకు వికేంద్రీకరణ ఉద్యమంలో భాగంగా విశాఖ గర్జన ర్యాలీలో నగర మేయర్ భారీ జన సమీకరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ వికేంద్రీకరణతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆ దిశగా పరిపాలనను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నారని, అందులో భాగంగా విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటించి తద్వారా ఉత్తరాంధ్రను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారని, ఉత్తరాంధ్రను అభివృద్ధిలో నడిపించేందుకు విశాఖను పరిపాలన రాజధానిగా చేయాలని ఉత్తరాంధ్ర ప్రజల ఆశయం మేరకు నేడు లక్ష మందితో విశాఖ గర్జనను ఏర్పాటు చేయడం జరిగిందని, అందుకు జోరున వర్షం పడుతున్నా ఉత్తరాంధ్ర ప్రజానీకం లెక్కచేయకుండా హాజరయ్యారని, ఇందులో ముఖ్యంగా వివిధ స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థల ప్రతినిధులు భారీ స్థాయిలో నగర ప్రజలు ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల ఉద్యోగులుతో పాటు జివిఎంసి ఉద్యోగులు కూడా పాల్గొన్నారని వారందరికీ ప్రత్యేకంగా నగర మేయర్ కృతజ్ఞతలు తెలియజేసారు.

వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఐదు కొత్త వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం ఏర్పాట్లు

విజయనగరం: రాష్ట్రంలో ప్రభుత్వం ద్వారా కొత్తగా ఏర్పాటు కానున్న ఐదు వైద్య కళాశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రవేశాలు చేపట్టేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు చెప్పారు. విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల వైద్య కళాశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్ లు చేపట్టేందుకు అవసరమైన వసతులు కల్పించడంపై దృష్టి సారించామన్నారు. ఈ ప్రాంతాల్లో భారతీయ వైద్య మండలి నిబంధనల మేరకు 330 పడకల ఆసుపత్రులు అందుబాటులో ఉన్నందున ఆయా ప్రదేశాల్లో వచ్చే ఏడాది నుంచి తరగతులు చేపట్టేందుకు వీలుగా అవసరమైన అదనపు వసతులు కల్పిస్తూ భవనాలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రంలో కొత్తగా ఏర్పాటవుతున్న వైద్య కళాశాల భవనాల నిర్మాణ పరిస్థితి, బోధనాసుపత్రిగా రూపొందించనున్న జిల్లా కేంద్ర ఆసుపత్రిలో కల్పిస్తున్న అదనపు వసతులు ఏ మేరకు జరుగుతున్నాయనే పరిశీలన చేసే నిమిత్తం ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు శనివారం జిల్లా కేంద్రంలో పర్యటించారు. తొలుత గాజులరేగ వద్ద నిర్మాణంలో వున్న వైద్య కళాశాల భవనాల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. వచ్చే డిసెంబర్ నాటికి వైద్య కళాశాల భవనాలు సిద్ధం చేయాలని నిర్మాణ సంస్థ ఎన్.సి.సి. ప్రతినిధులకు సూచించారు.

అనంతరం జిల్లా ఆసుపత్రిని సందర్శించిన ముఖ్య కార్యదర్శి బోధనాసుపత్రిగా మార్పు చేయనున్న దృష్ట్యా దీనికి అవసరమైన అదనపు సౌకర్యాల కల్పన ఏ మేరకు జరిగిందనే విషయం తెలుసుకునేందుకే ఈరోజు పర్యటిస్తున్నట్లు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు. ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి రాష్ట్రంలో 17 కొత్త వైద్య కళాశాలల్ని ఏర్పాటుకు నిర్ణయించారని, దీనిలో భారత వైద్య మండలి నిబంధనల మేరకు 330 పడకల ఆసుపత్రి సిద్ధంగా వున్నచోట వెంటనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. వైద్య కళాశాల ఏర్పాటులో భాగంగా ఇప్పటికే ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అధ్యాపకుల నియామకం కోసం ప్రక్రియ ప్రారంభించి కొందరిని ఎంపిక చేయడం జరిగిందని, మిగిలిన పోస్టులకు నియామకాలు వచ్చే వారంలో చేపడతామన్నారు.

దేశవ్యాప్తంగా నేడు 75 డీబీయూలను జాతికి అంకితం చేయనున్న ప్రధానమంత్రి

హైదరాబాద్: దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలను మారుమూల ప్రాంతాలకు చేరవేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆదివారం (16 అక్టోబర్, 2022న) 75 డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్లను (డీబీయూ) జాతికి అంకితం చేయనుంది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో 75 డీబీయూలను ఏర్పాటు చేయనున్నట్లు 2022-23 బడ్జెట్ సమావేశాల సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ వెల్లడించిన నేపథ్యంలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ డీబీయూలను జాతికి అంకితం చేయనున్నారు.

దేశవ్యాప్తంగా 75 డీబీయూలు ప్రారంభం కానుండగా ఇందులో మూడు తెలంగాణలో, రెండు ఆంధ్రప్రదేశ్ నుంచి ఉన్నాయి. తెలంగాణలో ఒకటి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో, రెండవది ఖమ్మం జిల్లాలో, మూడవది జనగామలో ఏర్పాటు కానుంది. జనగామలో జరిగే ఈ కార్యక్రమానికి కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొననున్నారు.

పెరుగుతున్న బ్యాంకింగ్ అవసరాల నేపథ్యంలో.. ప్రతి ఒక్కరికీ బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురావడంపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) ఈ డీబీయూల ఏర్పాటు వెనక విశేషంగా కృషిచేస్తోంది. ఈ డీబీయూల ద్వారా వివిధ పథకాల లబ్దిని నేరుగా లబ్దిదారులకు చేర్చేందుకు సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ తెరవడం, ఫిక్స్-డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు, కరెంట్ అకౌంట్ తెరవడం, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్ వంటివి కలిగిన డిజిటల్ కిట్లను అందజేయడం, వ్యాపారస్తుల కోసం యూపీఐ క్యూఆర్ కోడ్, భీమ్-ఆధార్, పాయింట్ ఆఫ్ సేల్ మొదలైనవి అందుబాటులోకి తీసుకురానున్నారు.

విశాఖను మీరు రాజధాని చేయడమేంట్రా బాబూ.. దేశానికి రెండో రాజధాని

ఏపీలో వైసీపీ పర్సెంట్ విపక్షాలుగా సాగుతున్న రాజకీయంలో ఇవాళ మరో టర్నింగ్ పాయింట్ ఎదురైంది. విశాఖలో మూడు రాజధానుల కోసం నాన్ పొలిటికల్ జేఏసీ సాయంతో వైసీపీ నిర్వహించిన విశాఖ గర్జనపై అమరావతిని సమర్థిస్తున్న విపక్షాలు విరుచుకుపడుతున్నాయి. ఇదే క్రమంలో జనసేన నేతలు కూడా రెచ్చిపోతున్నారు.

విశాఖలో వైసీపీ గర్జనపై స్పందించిన జనసేనాని పవన్ కళ్యాణ్ సోదరుడు, జనసేన పీఏసీ నేత కూడా అయిన నాగబాబు సంచలన ట్వీట్ చేశారు. విశాఖను రాజధాని చేస్తామంటున్న వైసీపీ నేతల్ని ఉద్దేశించి నాగబాబు

పెట్టిన ఈ ట్వీట్ లో దేశానికి రెండో రాజధాని ప్రస్తావన కూడా చేశారు. దీంతో ఇప్పుడు నాగబాబు ట్వీట్ వైరల్ అవుతోంది. నాగబాబు రియాక్షన్ వైసీపీ నేతలకు మింగుడు పడటం లేదు. విశాఖ గర్జన ద్వారా మూడు రాజధానుల వాదన బలంగా వినిపించామని వైసీపీ నేతలు భావిస్తున్న తరుణంలో నాగబాబు పెట్టిన ఈ ట్వీట్ వారిని షాక్ కొట్టించేలా ఉంది. నాగబాబు విశాఖను మీరు రాజధాని చెయ్యటం ఏంట్రా బాబు . Vizag already రాజధాని అమ్మమొగుడు లాంటి సిటీ. ఏలైతే ఇండియాకి రెండవ రాజధాని చెయ్యమని గర్జించండి అంటూ వ్యాఖ్యానించారు. ఇప్పటికే విశాఖను రాజధాని చేసేందుకు వైసీపీ చేస్తున్న ప్రయత్నాల్ని వ్యతిరేకిస్తున్న వైసీపీ ఇవాళ ఉదయం గర్జన సందర్భంగా పవన్ కళ్యాణ్ ను బాయ్ కాట్ చేయాలని, నిలదీయాలని ఏలుపునిచ్చారు. దీనిపై స్పందించి నాగబాబు ఈ ట్వీట్ పెట్టినట్లు తెలుస్తోంది.

రైతుల వేలిముద్రలకు గడువు పొడిగింపు

జిల్లాలో ఇప్పటివరకు ఖరీఫ్ 2022 లో 3,79,001 ఎకరాలలో వివిధ పంటల సాగు జరుగుతున్నది. దీనిలో ప్రధానముగా వరి పంట 2,31,967 ఎకరములలో, మొక్కజొన్న 26,248 ఎకరములలోమరియు ప్రత్తి పంట 4,594 ఎకరములలో సాగు జరుగుచున్నది. ఈ మూడు పంటలకు ఖరీఫ్ పంటకాలంలో వై యస్ ఆర్ ఉచిత పంటల భీమా పథకం వర్తిస్తుంది. ప్రస్తుతము 100 శాతం ఈ పంట నమోదు పూర్తి అయ్యింది. రైతు యొక్క ఈ కే వై సి వరి పంట 2,00,657 ఎకరములలో(87%), మొక్కజొన్న 20,312 ఎకరములలో (77%) మరియు ప్రత్తి పంట 3,781 ఎకరములలో (82%) శాతం పూర్తి అయింది. అలాగే ఇప్పటివరకు వి.ఏ.ఏ లు నూరు శాతం మరియు వి.ఆర్.ఓ లు కలిపి 99% ఈ-క్రాప్ ను ధృవీకరించటం జరిగినది. రైతు సోదరులు పంటల భీమా, పంటకొనుగొలు, పంట నష్ట పరిహారం, బ్యాంకు ఋణాలు మొదలగు పథకాలకు అర్హత పొందాలంటే ఈ-కేవైసీ (బయోమెట్రిక్ వేలిముద్ర) తప్పనిసరిగా చేయించుకోవాలి, కావున రైతు సోదరులు, మీ రైతు భరోసా కేంద్రాలకు వెళ్ళి మీ ఈ-క్రాప్ వివరాలను సరిచూసుకొని ఈ నెల 14 తేదీ లోగా ఈ- కేవైసీ (బయోమెట్రిక్ వేలిముద్ర) వేయాలి.

ఈ- కేవైసీ (బయోమెట్రిక్ వేలిముద్ర) వెయ్యని రైతులు ఇంకను 18% రైతులకు ఈ- కేవైసీ (బయోమెట్రిక్ వేలిముద్ర) జరగని కారణముగా ప్రభుత్వమూ వారు రేపు కుడా ఈ- కేవైసీ (బయోమెట్రిక్ వేలిముద్ర) వేసుకొనడానికి రైతు భరోసా కేంద్రానికి వెళ్లవలసినదిగా జిల్లా జాయింట్ కలెక్టరు గారు ఆదేశించారు. కావున అందరు రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవసినడిగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వ.టి రామారావు ఇందుములుగా తెలియజేసారు.

రైతుల జాబితాను మాత్రమే ఈ నెల 17-తేదీ నుండి సామాజిక తనిఖీకోసం రైతు భరోసా కేంద్రాలలో వుంచటం జరుగుతుంది.ఈ- కేవైసీ (బయోమెట్రిక్ వేలిముద్ర) వెయ్యని రైతులు ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాల లబ్ది ని కోల్పోవడం జరుగుతుంది.

మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24x7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24x7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24x7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టా, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.